జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 06 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 121 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హర్మూజ్ జలసంధిలో కొత్తగా ఇరాన్ 'సర్వీస్ ఫీజు'

ప్రపంచ దేశాలకు చమురు రవాణాలో అత్యంత కీలకంగా హర్మూజ్ జలసంధిపై.. కీలక నిర్ణయం తీసుకునే దిశగా ఇరాన్ అడుగులు వేస్తోంది. తమ ప్రాదేశిక జలాల పరిధిలోకి వచ్చే ఈ మార్గంలో ప్రయాణించే నౌకల నుంచి ఇక నుంచి సర్వీస్ ఫీజు (సేవా రుసుం) వసూలు చేయాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇది సాధారణ టోల్ కాదని.. సముద్ర

మిగతా1 2లో..

## ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ దౌత్య చర్చలు?

**జులై 11న మరోసారి చర్చలు మొదలయ్యే అవకాశం!**

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణే లక్ష్యంగా అమెరికా-ఇరాన్ దేశాల మధ్య దౌత్యచర్చలు తదుపరి ఘట్టానికి చేరుకున్నాయి. తదుపరి చర్చలకు

మిగతా 2లో..

# మెట్రో ఫేజ్-2ను ఆమోదించండి

- విలువల అంచనా ప్రక్రియ వేగవంతం చేయాలి
- జాప్యం వల్ల ప్రాజెక్ట్ వ్యయం పెరిగే ప్రమాదం
- భేటీ నిర్ణయాలు ఇంకా అమలు కావడం లేదు
- ఆశించిన స్థాయిలో మెట్రో ఫేజ్-2 పురోగతి లేదు
- హైదరాబాద్‌కు ప్రజారవాణా వ్యవస్థ విస్తరించాలి
- రుణాల పునర్వ్యవస్థీకరణపై నిర్ణయం తీసుకోవాలి
- ఎస్బీఐ క్యాప్స్‌కు మెట్రో బాధ్యతలు అప్పగించండి
- కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ



**హైదరాబాద్ మెట్రో రైలు నిర్ణయాల అమలులో జాప్యంతో నిర్మాణ వ్యయం భారీగా పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎస్‌బీఐ క్యాప్స్ మదింపు నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ అనే నిర్ణయం కారణంగా అటు ప్రతిపాదిత కొత్త కోచ్‌ల కొనుగోలు ఆలస్యం, ఇటు రెండో దశ డీపీఆర్ అంచనాలు సైతం భారీగా పెరగనున్నాయి. దీంతో ఢిల్లీ భేటీలో నిర్ణయాల మేరకు విధివిధానాలు ఖరారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డిలకు లేఖలు రాశారు.**

విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ భవిష్యత్తు రవాణా వ్యవస్థకు కీలకంగా భావిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం మరోసారి దూకుడు పెంచింది. ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పటికీ ఆశించిన స్థాయిలో మెట్రో ఫేజ్-2 పురోగతి కనిపించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మనోహర్ లాల్ ఖట్టర్‌లకు లేఖలు రాశారు. ఈ ప్రాజెక్టు ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్య, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుంటే మెట్రో విస్తరణ అత్యవసర అవసరంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి తన లేఖల్లో పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఆధునిక ప్రజారవాణా వ్యవస్థ మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. అందుకే మెట్రో ఫేజ్-2కు కేంద్రం తక్షణ ఆమోదం ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ కూడా ఆలస్యం అవుతోందని సీఎం రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రాజెక్ట్ ఆర్థిక విలువను నిర్ధారించే బాధ్యతలను ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని గతంలో నిర్ణయించినప్పటికీ..

# సింగరేణికి బకాయి కష్టాలు..!

- రూ.38,508 కోట్ల బకాయిలతో సింగరేణికి ఆర్థిక ఒత్తిడి
- తెలంగాణ విద్యుత్ సంస్థల నుంచే అత్యధిక బకాయిలు
- పన్నెండేళ్లలో పన్నెండు రెట్లు పెరిగిన భారం
- బొగ్గు సరఫరా కొనసాగుతున్నా.. చెల్లింపుల్లో జాప్యం
- సంస్థ విస్తరణ, కొత్త గనులపై ప్రభావం
- ప్రభుత్వ జోక్యంపై పెరుగుతున్న డిమాండ్లు

**తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రభుత్వాల ఘనతగా ప్రచారం పొందుతున్నా, ఆ విద్యుత్ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ మాత్రం భారీ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును నిరంతరం సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలు సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో సింగరేణిపై వేల కోట్ల రూపాయల బకాయిల భారం పడింది. రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు రూ.3 వేల కోట్లుగా ఉన్న బకాయిలు, జూన్-2026 నాటికి అన్ని సంస్థలు కలిపి రూ.38,508 కోట్లకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 5, ప్రజా జ్యోతి : తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రభుత్వాల ఘనతగా ప్రచారం పొందుతున్నా, ఆ విద్యుత్ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ మాత్రం భారీ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును నిరంతరం సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలు సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో సింగరేణిపై వేల కోట్ల రూపాయల బకాయిల భారం పడింది. రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు రూ.3 వేల కోట్లుగా ఉన్న బకాయిలు, జూన్-2026 నాటికి అన్ని సంస్థలు కలిపి రూ.38,508 కోట్లకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

### 95 శాతం బకాయిలు తెలంగాణ విద్యుత్ సంస్థలివే..

సింగరేణి బొగ్గును తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు, మిగతా 12లో..

# కాలంతో పోటీపడి కాళేశ్వరం నిర్మించాం

- దశాబ్దాలు గడిచినా పోలవరం పూర్తి కాలేదు..
- కాలంతో పోటీపడి అద్భుతంగా నిర్మాణం
- కాళేశ్వరం సాధారణ గ్రావిటీ ప్రాజెక్ట్ కాదు
- 'బాహుబలి' మోటార్లతో అద్భుతాలు చేశాం
- కాంగ్రెస్ చేతకానితనంతో వృథాగా నీరు
- సముద్రంలోకి గోదావరి జలాలు వెళ్ళాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కన్నెపల్లి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలన



ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుపై తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పుట్టకముందు నుంచే పోలవరం ప్రాజెక్టు గురించి వింటున్నామని, కానీ దశాబ్దాలు గడుస్తున్నా అది ఇంకా పూర్తి కాలేదన్నారు. అయితే 2028లో పూర్తి కావొచ్చేమో అన్నారు. ఇందుకు భిన్నంగా తెలంగాణలో కేసీఆర్ కాలంతో పోటీపడి అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మించారని కొనియాడారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతల బృందం భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్ హౌస్‌కు చేరుకొని పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. 'మా పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు గురించి దశాబ్దాలుగా వింటున్నాం. నాకు ఈ నెలతో 50 ఏళ్లు నిండుతున్నాయి. నేను పుట్టకముందు నుంచే పోలవరం గురించి చర్చలు జరుగుతున్నాయి. 50, 60 ఏళ్ల క్రితం సినిమాల్లో కూడా మిగతా 2లో..




# బ్యారేజీల్లో నీరు నిల్వతో ప్రమాదం

- 44 గ్రామాలు ముంపునకు గురౌతాయి
- ఇంజినీర్లు, ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించారు
- నిర్మాణ లోపాలతో పంపింగ్ లో జాప్యం
- కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు
- దీనికి గత ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శలు

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీరు నిల్వ చేస్తే భద్రాచలం సహా 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఇంజినీర్లు, ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించాయని తెలిపారు. బ్యారేజీల నిర్మాణ లోపాల వల్లే పంపింగ్ సాధ్యం కావడం లేదని చెప్పారు. రైతుల కోసం కాకుండా కమీషన్ల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మించిందని మిగతా 2లో..

# 7,437 పోస్టుల భారీ భర్తీకి గ్రీన్ సిగ్నల్

**పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక ప్రకటన**

**పలు విభాగాల్లో త్వరలోనే నోటిఫికేషన్లు చాన్స్**



పోలీస్ కొలువు సాధించాలనే పట్టుదలతో ఉన్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలో భారీగా పోలీస్ ఉద్యోగాల భర్తీకి సర్కారు అనుమతినిచ్చింది. మొత్తం 7,437 పోస్టుల నియామకాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆదివారం అధికారిక ప్రెస్ నోట్‌ను విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ మిగతా 12లో..

## నల్గొండ జిల్లాలో కారు ప్రమాదం..

**కారును ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు**

**ప్రమాదంలో నలుగురు మృతి**

నల్గొండ జిల్లా.. పెద్ద కాపర్తి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. చిట్యాల నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారును.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టడంతో..

మిగతా 2లో..

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

- వరదలతో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తం
- వర్షంతో జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు
- ముంబయి, రాయ్‌గఢ్‌కు ఐఎండీ రెడ్ అలర్ట్



ముంబయి మహానగరాన్ని కుండపోత వర్షాలు ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబయి, రాయ్‌గఢ్ జిల్లాలకు రానున్న మూడు గంటల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో గత 23 గంటల్లోనే 250 నుంచి 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఐఎండీ వివరాల ప్రకారం, శనివారం ఒక్కరోజే ముంబయిలోని పలు ప్రాంతాల్లో కేవలం 12 గంటల వ్యవధిలోనే 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సముద్రంలో నీటి మిగతా 12లో..

# సంపాదకీయం

## మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమసియా !

ట్రంప్ ప్రపంచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పుడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీవల చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ కూడా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందంటూ ఎవర్ లఫ్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బ్రహెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బ్రహెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కికు'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజామున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖెష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడు లు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది. అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బ్రహెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బ్రహెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉన్నాయి. వాటిలో నాలుగు ఎరువులను, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి. ఇప్పుడు ఉద్రిక్తతల కారణంగా పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన కలుగుతోంది.

## నల్గొండ జిల్లాలో కారు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

స్పాట్‌లోనే కారులోని నలుగురు చనిపోయారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఏడేళ్ల పిల్లాడు ఉన్నారు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం స్థానికుల్ని కలచివేసింది. ప్రైవేట్ ట్రావెల్స్



బస్సులను నడుపుతున్న చాలా మంది డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. వారు సరిగా నిద్ర పోకుండా.. డ్రైవింగ్ చేస్తూ.. నిద్ర మత్తులో ప్రమాదాలు చేస్తున్నారు. కొంతమంది అతివేగంతో నడుపుతూ.. ప్రాణాలు తీస్తున్నారు. ఈ ఘటనలో బస్సు చాలా వేగంగా వచ్చినట్లు తెలుస్తోంది. కారు నుజ్జునుజ్జైంది. బస్సు బలంగా ఢీకొట్టడం వల్లే ఇంత ఘోరమైన ప్రమాదం జరిగింది. చాలా ప్రమాదాలు రాత్రి వేళల్లో జరుగుతున్నాయి. కొంతమంది చీకట్లో వీధి లైట్లు సరిగా లేని ప్రాంతాల్లో ప్రమాదాలు చేస్తున్నారు. అందువల్ల రాత్రివేళ ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలి. వాహనాల్ని అతి వేగంగా నడపకుండా.. జాగ్రత్తగా డ్రైవ్ చెయ్యాలి. అలాగే.. వేరే వాహనాలు ఢీకొట్టకుండా చూసుకోవాలి. లేదంటే ప్రాణాలే పోతున్నాయి.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

## కాలంతో పోటీపడి కాళేశ్వరం

# నిర్మించాం



మొదటిపేజీ తరువాయి..

దీని ప్రస్తావన ఉండేది. పోలవరం అనేది గోదావరికి అడ్డంగా కట్టి డెల్టాకు నీళ్లు తీసుకెళ్లే ఒక గ్రావిటీ ఆధారిత ప్రాజెక్ట్. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎం అయ్యాక 2004-05లో దీనికి మళ్లీ పునాది రాయి పడింది. ఇప్పటికి 21, 22 ఏళ్లు అవుతున్నా ఆ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. ఆంధ్రా ప్రాజెక్టులతో పోలిస్తే తెలంగాణలో కేసీఆర్ నాయకత్వం, ఇక్కడి ప్రజలపై ఆయనకున్న కమిట్‌మెంట్ పూర్తిగా భిన్నమైనది. కేసీఆర్ కాలంతో పోటీ పడుతూ, ఎండకాలంలో సైతం నీళ్లు దొరికే అత్యుత్తమమైన పాయింట్‌ను ఎంచుకుని ప్రాజెక్టులను నిర్మించారు. కాళేశ్వరం సాధారణ గ్రావిటీ ప్రాజెక్ట్ కాదని, 80 మీటర్ల నుంచి ఏకంగా 620 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసేలా భారీ 'బాహుబలి' మోటార్లను పెట్టి అద్భుతాలు చేశాం. గోదావరి, ప్రాణహిత కలిసిన తర్వాత, కరువు కాలంలోనూ నీరు పుష్కలంగా ఉండే ప్రాంతాన్ని గుర్తించి మరీ ఈ ప్రాజెక్టుకు పునాది వేసి, విజయవంతంగా పూర్తి చేశామని' కేటీఆర్ స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ సర్కార్ ఎన్నో అడ్డంకులు సృష్టించి, తమ పర్యటనను అడ్డుకోవాలని చూసినా... వాటన్నిటినీ అధిగమించి ఇక్కడి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి కన్నెపల్లికి చేరుకునేందుకు సాధారణంగా 4 గంటలు పడుతుందని, కానీ పెంబర్తి, జనగామ, ఘన్‌పూర్, పరకాల, భూపాలపల్లి, కాటారం, మహదేవ్‌పూర్‌లో అడుగడుగునా పోలీసులు తమ్మల్ని అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల నుండి ఆదేశాలు ఉన్నాయంటూ పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుబడుతూ, తాము ఇక్కడికి రాజకీయ కక్ష తీర్చుకునేందుకు రాలేదని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా నీళ్ల కోసం పోరాటాలు కొనసాగాయని, తెలంగాణ భౌగోళికంగా గోదావరి, కృష్ణా నదులు కింద పారుతుంటే భూములు పైనున్నాయి. అందువల్ల లిఫ్ట్ ద్వారా మాత్రమే నీటిని తరలించే బృహత్తర ప్రణాళికను కేసీఆర్ ప్రభుత్వం చేసిందని' కేటీఆర్ పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ఎత్తుపై గతంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అభ్యంతరాల నేపథ్యంలో, ఎంతటి కరువులోనైనా నీటి లభ్యత ఉండే మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టాలని అధికారులు సూచించారని కేటీఆర్ తెలిపారు. ఐదు దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని, కానీ తాము మూడున్నరేళ్ల కాలంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని చెప్పారు. కాళేశ్వరం అంటే కేవలం ఒక బ్యారేజీ కాదని, అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంపుహౌస్‌లు, 1531 కి.మీ. కాల్వల సమాహారమని వివరించారు. మేడిగడ్డ బ్యారేజీలో కేవలం 2 పిల్లర్లు కుంగితే, దానికి రూ.400 కోట్లతో రిపేర్ చేయడానికి ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కాళేశ్వరం కూలేశ్వరమైందని కాంగ్రెస్ నాయకులు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని, ప్రస్తుతం మేడిగడ్డతో అవసరం లేకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా ప్రభుత్వం పంపులు ఆన్ చేయడం లేదని, దీనివల్ల 98 వేల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొత్తగా 40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిందని, ఎస్ఆర్ఎస్పీలో నీళ్లు లేకుంటే రివర్స్ పంపింగ్ ద్వారా నింపుకోవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు.

7 జిల్లాలకు సాగు, తాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ కాళ్లు నరికేసి పడావు పెట్టడం వల్లే ఇవాళ హైదరాబాద్‌లో తాగునీటి కోసం 15 వేల వాటర్ ట్యాంకర్లు పెరిగాయని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణానికి మొత్తం రూ.94 వేల కోట్లు ఖర్చయితే, కాంగ్రెస్ నాయకులు లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు చెప్తున్నారని, సీఎం రేవంత్‌కు సోయి, ఉత్తమ్‌కు స్పృహ లేదని ఎద్దేవా చేశారు. 2014 కంటే ముందు రికార్డు స్థాయిలో పంటలు ఎందుకు పండలేదో చెప్పాలని డిమాండ్ చేస్తూ, కాళేశ్వరం వచ్చాకే సూర్యాపేట లాంటి జిల్లాలకు నీళ్లొచ్చాయని, పంజాబ్‌ను తలదన్ని వరి ధాన్యంలో తెలంగాణ నెంబర్ వన్ కావడానికి, రైతుల ఆత్మహత్యలు తగ్గడానికి కాళేశ్వరం ప్రాజెక్టే కారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బ్యారేజీల్లో నీరు నిల్వతో

# ప్రమాదం




మొదటిపేజీ తరువాయి..

ఆరోపిస్తూ, కాళేశ్వరం వైఫల్యానికి గత ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) రిపోర్టు ప్రకారం 3 బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడం సురక్షితం కాదని స్పష్టం చేశారు. బ్యారేజీల పునాదుల్లో లోపాలు ఉన్నాయని నిపుణులు గుర్తించారని పేర్కొన్న మంత్రి ఉత్తమ్.. ఇలాంటి పరిస్థితుల్లో నీటిని నిల్వ చేస్తే మేడిగడ్డకు నష్టం వాటిల్లడంతో పాటు భద్రాచలం, పరిసర గ్రామాల్లో ముంపు ముప్పు తలెత్తే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించాలని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న డిమాండ్ టెక్నికల్‌గా సాధ్యం కాదని మంత్రి తేల్చి చెప్పారు. ప్రాణహిత నుంచి ఎత్తిపోసే నీరు అన్నారం, అక్కడి నుంచి సుందిళ్ల బ్యారేజీలకు చేరాల్సి ఉంటుందని.. అయితే ఈ 2 బ్యారేజీలు దెబ్బతిన్న నేపథ్యంలో నీటి నిల్వ, పంపింగ్ వ్యవస్థ కొనసాగడం అసాధ్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం భారీగా ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ.. వాటి రూపకల్పనలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రానికి భారంగా మారాయని మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. రైతుల అవసరాల కంటే రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వడంతో ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయని విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మార్చడం, కాళేశ్వరాన్ని ప్రస్తుత రూపంలో నిర్మించడం వల్లే వ్యయం పెరిగిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాగ్ నివేదికలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు నమోదయ్యాయని మంత్రి ఉత్తమ్ గుర్తుచేశారు.


ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనిచేయాలంటే భారీ స్థాయిలో విద్యుత్ అవసరమవుతుందని.. నిర్మాణం పూర్తైన తొలి దశ నుంచే లీకేజీలు, సాంకేతిక సమస్యలు బయటపడినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. క్షేత్రస్థాయి ఇంజినీర్లు పలుమార్లు హెచ్చరించినా వాటిని విస్మరించి నీటి నిల్వ కొనసాగించడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సురక్షితంగా ఉంటే దాన్ని వినియోగించడానికి తమ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే నిపుణుల హెచ్చరికలను విస్మరించి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకునే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. కాళేశ్వరం అంశంపై వాస్తవాలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలు చేయడం కంటే సాంకేతిక నివేదికలను గౌరవించాలని ప్రతిపక్షాలకు సూచించారు.

## సర్ పేరుతో హిందువుల ఓట్లు తొలగించే కుట్ర..

- రాష్ట్రంలో హిందువులే మైనారిటీలుగా మారే పరిస్థితి
- అధికారులకు సహకరించని రాష్ట్ర ప్రభుత్వం
- ఒవైసీ బ్రదర్స్‌కు భయమంటే ఏంటో చూపిస్తాం..
- చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో ఫాతిమా విద్యాసంస్థలు
- ఆరోపణలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు సైలెంట్?
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతుతోనే ధైర్యంగా ఓవైసీ
- మేం అధికారంలోకి వస్తే అక్రమ నిర్మాణాలు కూల్చేస్తాం
- ఫాతిమా విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు..!

రాష్ట్ర ప్రభుత్వం "సర్" ప్రక్రియను ఉపయోగించుకుని హిందువుల ఓట్లను పెద్ద ఎత్తున తొలగించే కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సరైన సహకారం అందించడం లేదని, ఫలితంగా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలనలు నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణలోని హిందువులు అప్రమత్తంగా ఉండాలని, లేదంటే రాష్ట్రంలో హిందువులే మైనారిటీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను బండి సంజయ్ ప్రారంభించారు. కాచారం గ్రామంలో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా, మరో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దమ్మన్నపేటలో రూ.8.50 లక్షలతో, దేశాయిపేటలో రూ.36 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించడంతో పాటు, ఎంపీ ల్యాడ్స్ నిధులతో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన బస్టాండ్‌ను ప్రారంభించారు. అలాగే మన్నెగూడెంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్‌లో రూ.4.50 లక్షలతో సీసీ డ్రెయిన్, పోసానిపేటలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, దూంపేటలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం దేశాయిపేటలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ముందుగా రవాణా సౌకర్యాలు మెరుగుపడాలని, అందుకే తాను ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి రోడ్ల నిర్మాణానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారంతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సీఆర్ఐఎఫ్, జాతీయ రహదారుల విస్తరణ, ఉపాధి హామీ పథకాల ద్వారా భారీగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఏడు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లకు పైగా కేంద్ర నిధులు తీసుకురాగా, అందులో రోడ్ల నిర్మాణానికే రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలో మల్యాల--కాచారం, సిరికొండ--వేములవాడ, మేడిపల్లి--గోవిందారం వంటి రహదారుల అభివృద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారి పనులు దసరా నాటికి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, ఎల్కతుర్తి--సిద్దిపేట జాతీయ రహదారి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్--జగిత్యాల హైవే విస్తరణకు రూ.2,003 కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.

సీఆర్ఐఎఫ్ నిధుల కింద ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే రూ.291 కోట్లు తీసుకువచ్చి 1,341 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనల ద్వారా కూడా వందల కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులు నిర్మించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత తన ధ్యాస మొత్తం అభివృద్ధిపైనే ఉంటుందని బండి సంజయ్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులంతా కలిసి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో రూ.1.77 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపించారు. మొత్తం రూ.10 లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ఇంత అప్పు చేసినప్పటికీ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే



పనులు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనేనని పేర్కొన్నారు. తెలంగాణను అప్పుల ఊబి నుంచి బయటపడాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని, బీజేపీకి అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలనతో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వీబీజీ రామ్‌జీ పథకంపై కోర్టుకు వెళ్లడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. పనిదినాలు పెంచి గ్రామాల్లో ఆస్తుల సృష్టి చేయడం తప్పా అని నిలదీశారు. మోదీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కారణంతోనే ఈ పథకాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చివరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 20 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన నాయకులను సమాజం గౌరవిస్తుందని పేర్కొంటూ, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఒవైసీ సోదరులపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ఫాతిమా విద్యాసంస్థలు చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో నిర్మించారన్న ఆరోపణలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు సైలెంట్‌గా ఉంటోందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతుతోనే ఓవైసీ ధైర్యంగా ఉన్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని.. ఫాతిమా విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు. హైకోర్టు పలుమార్లు అవకాశం ఇచ్చినా.. ఫాతిమా విద్యాసంస్థలకు సంబంధించిన నివేదికలు, చట్టపరమైన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిందని బండి సంజయ్ గుర్తుచేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఫాతిమా విద్యాసంస్థల వ్యవహారంలో స్పందించకుండా ఎందుకు జాప్యం చేస్తోందని నిలదీశారు.

## హర్మూజ్ జలసంధిలో కొత్తగా ఇరాన్ 'సర్వీస్ ఫీజు'

మొదటిపేజీ తరువాయి..

భద్రత, నౌకల రాకపోకల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలకు సంబంధించిన రుసుం అని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనపై ఒమన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ అధికారులు



వెల్లడించారు. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దుల్ రెజా రహ్మనీ మాట్లాడుతూ.. హర్మూజ్ జలసంధిలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు నౌకల కదలికలను సమర్థంగా పర్యవేక్షించేందుకు ఈ కొత్త విధానం తీసుకువస్తున్నట్లు తేల్చి చెప్పారు. సముద్ర కాలుష్యాన్ని కంట్రోల్ చేయడం, భారీ నౌకల రాకపోకల వల్ల ఏర్పడే సమస్యలను ఎదుర్కోవడం కూడా ఈ చర్యలో భాగమని పేర్కొన్నారు. అంతేకాకుండా.. క్లిష్ట సమయంలో ఇరాన్‌కు మద్దతుగా నిలిచిన మిత్రదేశాలకు ఈ సర్వీస్ ఫీజు విషయంలో ప్రత్యేక రాయితీలు లేదా మినహాయింపులు కల్పించే అంశాన్ని కూడా ఇరాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీనివల్ల ఆయా దేశాలకు ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాది కూడా హర్మూజ్ జలసంధి భద్రతపై కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఈ జలసంధి భద్రతను ఒమన్‌తో కలిసి పర్యవేక్షిస్తామని.. ఇతర దేశాలు సైనిక విన్యాసాలకు హర్మూజ్ జలసంధిని వేదికగా ఉపయోగించరాదని తీవ్ర హెచ్చరికలు చేశారు. హర్మూజ్ ప్రాంతం ఉద్రిక్తతలకు కాకుండా అంతర్జాతీయ వాణిజ్యానికి సురక్షిత మార్గంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో ఇరాన్ సూచించిన సముద్ర మార్గాన్ని పాటించకుండా ఒమన్ తీరానికి సమీపంగా ప్రయాణించేందుకు ప్రయత్నించిన 8 నౌకలను అధికారులు వెనక్కి పంపినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ పరిణామాలు హర్మూజ్ జలసంధిలో కొత్త నియంత్రణలు అమల్లోకి వచ్చే అవకాశాలను సూచిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో అధిగ భాగం రవాణా అవుతుండటంతో.. ఇరాన్ తీసుకోబోయే ఈ నిర్ణయం అంతర్జాతీయ చమురు మార్కెట్, షిప్పింగ్ రంగం, ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ దౌత్య చర్చలు?

మొదటిపేజీ తరువాయి..

ఇస్లామాబాద్ వేదికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కారణంగా తాత్కాలికంగా వాయిదాపడిన చర్చలు, జులై 11 నుంచి తిరిగి మొదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. పశ్చిమాసియాలో శాంతి కోసం జూన్ 18న అమెరికా-ఇరాన్ మధ్య చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. జూన్ 21న స్విట్జర్లాండ్‌లో పాకిస్థాన్, ఖతార్ దేశాల మధ్యవర్తిత్వంతో తొలివిడత సాంకేతిక చర్చలు జరిగాయి. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య దీర్ఘకాలంగా ఉన్న వివాదాల పరిష్కారానికి దౌత్య ప్రక్రియ సవ్యంగా సాగేందుకు చర్చల పునరుద్ధరణ అత్యంత కీలకమని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. తదుపరి దశ చర్చల కోసం పాకిస్థాన్‌తోపాటు స్విట్జర్లాండ్‌లోని 'బర్గెన్‌స్టాక్ రిసార్ట్' పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ ఇస్లామాబాద్‌లోనే ఈ సమావేశం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నట్లు 'డాన్' పత్రిక ఓ కథనంలో పేర్కొంది. జులై 11న జరిగే చర్చల్లో ఇరాన్ తరఫున పాల్గొనే ప్రతినిధుల బృందాన్ని త్వరలోనే ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 28న టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన భారీ సంయుక్త వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. మూడు దశాబ్దాలకుపైగా ఇరాన్‌ను పాలించిన ఆయన అంతిమయాత్ర ఆదివారం నుంచి మంగళవారం వరకు టెహ్రాన్, ఖోమ్ నగరాల్లో సాగనుంది. అంత్యక్రియలు జులై 9న మషాద్ నగరంలో ముగియనున్నాయి. ఆ ఈ కారణంగానే అమెరికా-ఇరాన్ మధ్య సాంకేతిక చర్చలు స్వల్పంగా ఆలస్యమయ్యాయి. ఇటీవల దోహాలో జరిగిన పరోక్ష చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించారు. విదేశాల్లో స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదలపై ఇరుపక్షాల మధ్య అవగాహన కుదిరినట్లు టెహ్రాన్ చెప్తున్నా అగ్రరాజ్యం మాత్రం ధ్రువీకరించడంలేదు. అయినప్పటికీ, హర్మూజ్ జలసంధిలో భద్రత, 60రోజుల కాల్పుల విరమణ ఒప్పందం సజావుగా సాగేందుకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్, పాకిస్థాన్‌లు నిరంతరం శ్రమిస్తున్నాయి. జులై 11 చర్చల అనంతరం, జులై మూడో వారంలో దోహాలో ఉన్నతస్థాయి ప్రత్యక్ష చర్చలు జరిగే అవకాశం ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య జరగనున్న తదుపరి రౌండ్ చర్చల్లో ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమం, ఆంక్షల సడలింపు, విదేశాల్లో స్తంభింపజేసిన టెహ్రాన్ ఆస్తులపై దృష్టి సారించవచ్చని దౌత్యవర్గాలను ఊటంకిస్తూ డాన్ పత్రిక పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో స్వేచ్ఛా నౌకాయానాన్ని నిర్ధరించడం, లెబనాన్‌లో ఇటీవల అంగీకరించిన కాల్పుల విరమణను కొనసాగించడంతో పాటు ప్రాంతీయ భద్రతా అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారని తెలిపింది. రెండు వారాల క్రితం సంతకం చేసిన ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం ప్రకారం ఏర్పడిన ఫ్రేమ్‌వర్క్‌ను ముందుకు తీసుకువెళ్లడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని చెప్పింది.

## యూరియా బుకింగ్ యాప్‌లో మార్పులు
### - ఏవో అంజిత్ కుమార్



**జన్నారం, జూలై 5 (ప్రజాజ్యోతి) :** రైతులు యూరియా బుకింగ్ చేసుకోవడానికి ప్రవేశపెట్టిన స్టేట్ యాప్ లో ప్రభుత్వం మార్పులు చేసిందని, దీనిని రైతులు గమనించాలని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూవిస్తీర్ణం ఆధారంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని, రెండు ఎకరాల వరకు గల రైతులు ఒకేసారి బుకింగ్ చేసుకోవచ్చని, రెండు నుండి ఐదు ఎకరాల వరకు గల రైతులు రెండు విడతలలో బుకింగ్ చేసుకోవాలని, 5 ఎకరాలకు పైగా ఉన్న రైతులు మూడు విడతలలో(40:30:30 నిష్పత్తి లో) బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. రెండు బుకింగ్లకు మధ్య కనీసం 20 తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. రైతులు ఈ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే ప్రణాళిక వేసుకొని యూరియా బుక్ చేసుకోవాలని అన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**జన్నారం, జూలై 5 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులను ఆదివారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నేపల్లి పంపు పర్యటన సందర్భంగా జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులు అక్కడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ పంపులు ఆన్ చేయకుండా రైతాంగాన్ని వంచిస్తున్న రేవంత్ సర్కార్ బండారం బయటపడుతుందని భయంతో కేటీఆర్ పర్యటన ఎలాగైనా అడ్డుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా పోలీసులను రంగంలోకి దించి భయానక వాతావరణంలో సృష్టిస్తుందని అన్నారు. నీళ్లు ఇవ్వడం చేతకాక నిలదీస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడాన్ని ఎవరు ఆపలేరని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో సుతారి వినయ్, చెట్టుపల్లి సత్యం, జాడి గంగాధర్, ఓల్లాల నర్సా గౌడ్,బందెల ప్రేమ్ సాగర్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

## భువనగిరికి భారీగా బయలుదేరిన బహుజనులు
### – మహేష్ వర్మ ఆధ్వర్యంలో రాజ్యాధికార సమరభేరికి తరలివెళ్లిన నాయకులు




**మంచిర్యాల, 5, జూలై (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాధికార సమరభేరి కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు జిల్లా నాయకుడు మహేష్ వర్మ ఆధ్వర్యంలో భువనగిరికి బయలుదేరారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో మంచిర్యాల జిల్లా ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని స్పష్టం చేశారు. రానున్నది బీసీల రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో సభకు తరలివస్తున్నారని తెలిపారు. ఈ సభ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలోనే సామాజిక తెలంగాణ నిర్మాణం సాకారమవుతుందని అన్నారు. అగ్రవర్ణ పార్టీలకు మద్దతు ఇస్తున్న బీసీ, బహుజన వర్గాల నాయకులను ప్రజలు గుర్తించి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## ఈనెల 15న సింగరేణి మెడికల్ బోర్డు నిర్వహణ
### ఏఐటీయూసీ యూనియన్ నాయకుల వెల్లడి

**మంచిర్యాల, 5 జూలై (ప్రజా జ్యోతి) :** సింగరేణి కార్మికుల వైద్య సంబంధిత పెండింగ్ కేసుల పరిష్కారానికి ఈ నెల 15వ తేదీన సింగరేణి మెడికల్ బోర్డు నిర్వహించనున్నట్లు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెయూనియన్ ప్రతినిధులు సింగరేణి యాజమాన్యంతో పలు దశల్లో జరిపిన చర్చలు సానుకూల ఫలితాన్ని ఇచ్చాయని తెలిపారు. కార్మికుల వైద్య సమస్యల పరిష్కారానికి సంబంధించి యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ బోర్డు నిర్వహణకు యాజమాన్యం అంగీకరించినట్లు వారు వివరించారు. వైద్య సంబంధిత పెండింగ్ కేసులు ఉన్న కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యూనియన్ నాయకులు సూచించారు.

## బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు



**జన్నారం, జూలై 5 (ప్రజాజ్యోతి) :** మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున నల్లపోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య ప్రధాన రహదారి వెంట స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వీర్ల గుట్టపై వెలిసిన నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకొని గ్రామదేవత కు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, మహేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు

# మహాకార్యానికి శ్రీకారం



**బాసర ఆలయ పునిర్మాణ పనులు ప్రారంభం**
**పనులు ప్రారంభించిన ఆలయ పునర్నిర్మాణదాత పద్మ ప్రియ సునంద్ దంపతులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**బాసర జులై ఐదు (ప్రజా జ్యోతి) :** ఎన్నో రోజుల కల నెరవేరనున్న వేళ... బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మానం జరగడం, ఆలయ అభివృద్ధి.. ఈ పనులను ప్రారంభింపజేయించారు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాసర ఆలయ అధికారులు అమ్మవారి ఆలయ దర్శనం నిలిపివేసి ఈరోజు పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 354 కోట్లునిధులు ఆలయ అభివృద్ధి కేటాయించడం, గర్భగుడి నిర్మాణానికి, మండప నిర్మాణానికి హైదరాబాద్ కు చెందిన దాత పద్మప్రియ సునంద్ దంపతులు 31 కోట్ల విరాళం ఇవ్వడంతో ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడ్డాయి. దేశంలోనే సుప్రసిద్ధ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం ఆలయ పునర్నిర్మానంతో మరింత అభివృద్ధి కానుంది. ఎన్నో సమస్యల నుండి బాసర అభివృద్ధి జరగాలని, ఆలయ పునర్నిర్మానం జరగాలని భక్తులు పెద్ద మొత్తంలో కోరినా అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాయంలోనే సాధ్యమైందని పలువురు అంటున్నారు. 400 కోట్లతో ఆలయ అభివృద్ధి జరగడం అంటే బాసర ఇక మరింత అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలగనుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పునర్నిర్మాణ దాత దంపతులను శాలువాతో సత్కరించి, పనులను వారితో ప్రారంభం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా నా హాయంలో ఆలయ పునః నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇది గొప్ప కార్యమని, అమ్మవారి క్షేత్రం నిర్మాణం కావడం ఎంతో పుణ్యఫలమని, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఆలయ అభివృద్ధిపైనే దృష్టి సారించడం జరిగిందని, పలుమార్లు శాసనసభలో మాట్లాడడం జరిగిందని, ప్రభుత్వం నిధులు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ పూజారులు, అధికారులను, శాలువాతో సత్కరించారు, మహాకార్యానికి అడుగులు పడడం పట్ల అమ్మవారి అనుగ్రహం ఉందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆలయ అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది, సరస్వతి క్షేత్రం మరింత దేదీప్యమానంగా వెలుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే భూమి పూజ చేసిన పనులు ఆపిన అటవీ శాఖ ఆంక్షలు
### – రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న పుట్టిగూడ గిరిజనులు





**జన్నారం, జూలై 5 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను, గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జూన్ 18న మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పుట్టిగూడ గ్రామంలో 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కానీ అటవీ శాఖ అధికారుల ఆంక్షల వల్ల సీసీ రోడ్డు మధ్యలోనే ఆగిపోవడంతో గ్రామ గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొంత దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం జరిగింది కానీ అటవీశాఖ ఆంక్షల వల్ల సిసి రోడ్డు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రస్తుత వర్షాలకు మట్టి రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో ఆ గ్రామ గిరిజనులు అవస్థలు పడుతున్నారు. పుట్టిగూడ నుండి మండల కేంద్రానికి రావడానికి అదొక్కటే దారి. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే తమ కష్టాలు తీరుతాయన్న గిరిజనులకు, అటవీశాఖ ఆంక్షలు వల్ల రోడ్డు నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో నిరాశ ఎదురైంది. గ్రామంలో అత్యవసర పరిస్థితి వస్తే 108 అంబులెన్స్ లోపలికి వెళ్లకుండా రోడ్డు మొత్తం బురద మయంగా మారింది. రోగులు ఆసుపత్రికి వెళ్లాలన్న, విద్యార్థులకు బడికి వెళ్లాలన్న, పనుల నిమిత్తం జన్నారం మండల కేంద్రానికి వెళ్లాలన్న ఆ గిరిజనులకు ఇది ఒకటే దారి ప్రస్తుత వర్షాలకు దారంతా బురద మయంగా ఉండడంతో నానా అవస్థలు పడుతున్నారు.

**వర్షాలకు అవస్థలు పడుతున్నాము – మండడి జంగు పటేల్ :** వర్షాలకు దారంతా బురదమయం కావడంతో గ్రామస్తులంతా అవస్థలు పడుతున్నామని కావున అధికారులు దయచేసి రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. లేనియెడల ఎమ్మెల్యే కలెక్టర్ల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. లేని యెడల రోడ్డుపై బైఠాయించి నిరసన చేస్తామని అన్నారు. **అటవీ భూమి కావడం వలన రోడ్డు నిర్మాణం ఆపివేశాము– ఇన్చార్జ్ ఎఫ్ఆర్ఓ వికాస్** ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణం ఎక్కడి వరకు జరిగిందో అక్కడి వరకు రెవెన్యూ భూమి, అని అక్కడి నుండి అటవీ శాఖ భూమి కావడం వలన పై అధికారుల ఆదేశాల మేరకు నిర్మాణం పనులు ఆపివేశామని అన్నారు. డైవర్షన్ తీసుకొని పై స్థాయి అధికారుల నుండి అనుమతులు తీసుకుంటే నిర్మాణం చేసుకోవచ్చని సూచించారు.

## ఎస్‌బీఐ తరహాలో యూనియన్ బ్యాంకు ఖాతాదారులకూ ప్రమాద బీమా కల్పించాలి : సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం




**మంచిర్యాల, 5, జూలై (ప్రజా జ్యోతి) :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఖాతాదారులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న ప్రమాద బీమా సౌకర్యం మాదిరిగానే యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇతర బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మరియు బ్యాంకు యాజమాన్యాలను నాయకులు కోరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, అలాగే సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఎస్‌బీఐ ఖాతాదారుల మాదిరిగానే యూనియన్ బ్యాంకు, ఇతర బ్యాంకుల్లో కూడా వేలాదిమంది విశ్రాంత ఉద్యోగులు ఖాతాలు కలిగి ఉన్నారని నాయకులు తెలిపారు. వారికి కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించడంతో పాటు అవసర సమయంలో కొండంత అండగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, కార్యదర్శి పోతరాజుల చంద్రయ్య, నాయకులు మునిశెట్టి ధర్మారావు, ఎం. రాంబాబు, ఎల్. లచ్చన్న, ఏ. రామన్న, చల్లా రాజిరెడ్డి, ఎల్. శంకర్‌రావు, పి. నారాయణ, గూడ శంకర్, శేషాంక్‌రావు, జి. బక్కయ్య, ఎం. రాజేశ్వర్‌రావు, ఎస్. భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### భీమారం మండలంలో అభివృద్ధి పనులకు
# మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన

**కిష్టంపేటలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి**







**మంచిర్యాల, 5, జూలై (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డా.జి.వివేక్ వెంకటస్వామి అ న్నారు. శనివారం భీమారం మండలంలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్–63) పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో బుర్ర స్వరూప -- చంద్రగౌడ్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కుమార్ దీపక్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భీమన్న దేవుని గజాల ఊరేగింపు
### నేడు భీమన్న జాతర మహోత్సవం



**సోన్, జూలై 05 (ప్రజా జ్యోతి) :** సోన్ మండలం సాకెరా గ్రామంలో భీమన్న దేవుని గజాల ఊరేగింపు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. పవిత్రమైన గంగస్నానానికి తీసుకెళ్లే ముందు గజాలను గ్రామంలోని వీధి వీధిన ప్రతి ఇంటికి, భాజాబజంత్రీలు, సాంప్రదాయ నృత్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజాలకు స్వాగతం పలికారు. మహిళలు గజాలకు పసుపు, కుంకుమలు సమర్పించి భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం భీమన్న జాతర మహోత్సవం జరుగుతుందని నాయక్‌పోడ్ కులస్తులు తెలిపారు. జాతరను పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించగా, ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బాలాలయంలోనే అమ్మవారి దర్శనాలు..



**బాసర జూలై 5(ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఉత్సవమూర్తులను బాలాలయంలో ప్రతిష్ఠించిన నేపథ్యంలో భక్తులు బాలాలయంలోనే అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకుడు సంజీవ్ పూజారి, ఆలయ ఈవో అంజనీదేవి తెలిపారు. బాలాలయంలో రూ.1,000 టికెట్‌తో అక్షరాభ్యాస పూజలు, ధ్యాన మందిరంలో రూ.150 టికెట్‌తో అక్షరాభ్యాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని కోరారు. ఆలయ పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో బాసర అమ్మవారి ప్రధాన గర్భగుడి, మహాకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం నుంచి బాలాలయంలో ప్రతిష్ఠించిన ఉత్సవమూర్తులను మాత్రమే భక్తులు దర్శించుకోవాలని ఆలయ అధికారులు, అర్చకులు సూచించారు.

## ఆలయ నిర్మాణ దాత దంపతులకు గ్రామస్తుల సన్మానం



**బాసర, జులై 5(ప్రజా జ్యోతి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ప్రధాన ఆలయ పునర్నిర్మాణానికి ముందుకొచ్చిన హైదరాబాద్‌కు చెందిన సూరపనేని సునంద్--పద్మప్రియ దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్మాణ బాధ్యతను స్వచ్ఛందంగా చేపట్టిన దాత దంపతులకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యేలా గ్రామస్తులందరూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు

## మహాకార్యానికి శ్రీకారం..
### బాసర ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం





**బాసర జూలై 5 (ప్రజా జ్యోతి) :** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆలయ పునర్నిర్మాణ దాతలు పద్మప్రియ--సునంద్ దంపతులతో కలిసి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.354 కోట్ల నిధులు కేటాయించగా, గర్భగుడి, మండప నిర్మాణానికి దాతలు రూ.31 కోట్ల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, దాతలను సన్మానించారు. ఆలయ పునర్నిర్మాణంతో బాసర క్షేత్రం మరింత వైభవంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.



## తనగలలో చోరీ కలకలం-4.5తులాల బంగారం,8తులాల వెండి అపహరణ

వడ్డేపల్లి జూలై 05(ప్రజా జ్యోతి):
తనగల గ్రామంలో శనివారం రాత్రి జరిగిన చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది.గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి కల్వకుర్తికి వెళ్లి,రాత్రి సుమారు 1 గంటకు ఇంటికి తిరిగి వచ్చారు.ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి అనుమానం వ్యక్తం చేశారు.లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని లాకర్‌ను దుండగులు పగులగొట్టినట్లు గుర్తించారు.లాకర్‌లో ఉన్న సుమారు 4.5 తులాల బంగారు



ఆభరణాలు,8 తులాల వెండి వస్తువులను దుండగులు అపహరించినట్లు బాధితుడు తెలిపాడు.సమాచారం అందుకున్న శాంతినగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.శాంతినగర్ సీఐ స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు.బాధితుడు అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గ్రామంలో వరుసగా చోరీల భయం నెలకొన్న నేపథ్యంలో పోలీసు పహారా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీనివాస కాలనీలో పోచమ్మ, బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన మహోత్సవం

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జూలై 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో గల పోచమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ అమ్మవారు, గ్రామ కంఠశిల (బొడ్రాయి) పునః ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా దేవాలయానికి చేరుకున్న శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.



అనంతరం ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పునః ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు

చిన్నంబావి జులై 5 (ప్రజా జ్యోతి)
చిన్నంబావి, మండల కేంద్రంలోని పెద్దమారూర్,గ్రామంలో నూతనంగా నిర్మించిన జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య బీజేపీ నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను చాటుతాయన్నారు. జమ్ములమ్మ అమ్మవారి కృపవలన పెద్దమారూర్ గ్రామం తో పాటు నియోజకవర్గ మొత్తం శ్యామలంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ



ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ దాత జగ్గారి సుధాకర్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్ కర్నూల్ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, డి.ఎన్. రాము, సంపత్ కుమార్, గణేష్, గ్రామ రైతులు, బీజేపీ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## మార్చాలలో ఘనంగా సర్పంచ్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్

కల్వకుర్తి, జులై 5 (ప్రజా జ్యోతి)
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు దేశం పుల్లారెడ్డి పాల్గొన్నారు. పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వాతావరణాన్ని



పండుగలా మార్చారు.అనంతరం బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, డొక్కలింగం, వార్డు సభ్యులు కిషోర్, బాలరాజ్, మల్లేష్, జంగమయ్య, బాలరాజ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం!

-వ్యవసాయ బావిలో ఈత కొట్టిన మంత్రి
-నిత్య వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం
-మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ : జులై 05 (ప్రజా జ్యోతి)
ఆరోగ్యమే మహా భాగ్యమన్న మాటను ఆచరణలో చూపిస్తూ పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఫిట్‌నెస్‌పై తనకున్న మక్కువను చాటుకున్నారు.ఆదివారం కొల్లాపూర్ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలోని బావిలో గంటపాటు ఈత కొట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,మనిషి సంపాదించే సంపద కంటే ఆరోగ్యమే అతిపెద్ద పెట్టుబడి అని వయసుతో సంబంధం లేకుండా అందరు దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని ప్రతి రోజూ కనీసం ఒక గంట పాటు యోగ,ధ్యానం,వాకింగ్, జాగింగ్,రన్నింగ్ స్విమ్మింగ్ వంటి శారీరక శ్రమతో కూడిన పనులు చేయాలని వీటి వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు.వ్యాయామం కేవలం శరీర దారుఢ్యానికే కాకుండా,ఒత్తిడిని దూరంచేసి మానసిక ఉల్లాసాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని,యువతతో పాటు వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ





ఫిట్‌నెస్‌పై దృష్టి సారించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చురుకైన జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని,అందరూ ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## కొప్పునూర్ 116 ఎకరాల పెద్దనట్టు భూమిని పరిశీలించిన ఎల్లేని సుధాకర్ రావు

•జీవో–99తో భూముల స్వాధీనం అంగీకరించం.. గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాడుతాం

చిన్నంబావి, జులై 5 (ప్రజా జ్యోతి)
చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని 116 ఎకరాల 10 గుంటల భూమిని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు గ్రామ రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. భూమికి సంబంధించిన



సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, గ్రామ ప్రజల హక్కులకు భంగం కలగకుండా చట్టబద్ధంగా న్యాయం జరిగేలా అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైతు కమిటీ సభ్యుడు నిరంజన్ రెడ్డి డేగ శేఖర్ నంది సత్య రెడ్డి బిచ్చారెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల అనుమతి లేకుండా జీవో–99 పేరుతో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 116 ఎకరాల 10 గుంటల భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1938లో అప్పటి రైతు కమిటీ జటప్రోల్ గ్రామానికి చెందిన ఇరువెంగళాచార్యుల కుటుంబం నుంచి ఈ భూమిని కొనుగోలు చేసి గ్రామ పశువుల మేత అవసరాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు కొప్పునూర్ గ్రామ ప్రజలే ఈ భూమికి పట్టాదారులుగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు.కొప్పునూరుకు వలస వచ్చిన దాంగట్ల సుబ్బన్న వారసులు కొందరు అధికారులతో కుమ్మక్కై పాత రికార్డులను ట్యాంపరింగ్ చేశారని ఆరోపించారు. అయితే 2010లో ఆన్‌లైన్ భూ రికార్డుల వ్యవస్థలో నమోదైన స్కాన్ కాపీల్లోనూ, ప్రస్తుతం 451, 452, 453, 461, 463/ఆ, 464, 465, 466/1, 467/1 సర్వే నంబర్లలోనూ గ్రామ ప్రజల పేర్లే పట్టాదారులుగా నమోదై ఉన్నాయని వివరించారు.గ్రామసభ నిర్వహించకుండా, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములను కేటాయించే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గ్రామస్థులు మండిపడ్డారు.గ్రామంలో పశువులు, గొర్రెలు, మేకలకు ఈ భూమే ప్రధాన మేత భూమి అని, దీనిని ఇతర అవసరాలకు కేటాయిస్తే పశుసంపదతో పాటు గ్రామ ప్రజల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆమోదంతో జరిగే అభివృద్ధికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ప్రజల హక్కులను కాలరాస్తూ



భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తే చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని గ్రామస్థులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి, బిచ్చారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, సత్యరెడ్డి, డేగ శేఖర్ యాదవ్, నంది శేఖర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, డి.ఎన్. రాము, సంపత్ కుమార్, గణేష్ రెడ్డి, ఆంజనేయులు, బూర్గుల జనేయులు, బూర్గుల బాబు, గ్రామ రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13 సంవత్సరాల మైనర్ పై ఐదు రోజులుగా అత్యాచారం

-32 మంది వివిధ హోటలో అత్యాచారం చేయడం మానవత్వం లేని మృగంల ప్రవర్తించిన మనుషులు

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూలై 05:
రాజస్థాన్లోని గంగానగర్ లో 13 సంవత్సరాల అమ్మాయి పై 32 మంది వివిధ హోటల్లో తిప్పుతూ ఐదు రోజులు అత్యాచారం చేయడం



హృదయాన్ని కలచి వేసే సంఘటన.మానవత్వం ఉన్న ప్రతి మనిషిని స్పందించే సంఘటన.అత్యాచారాలు ఈ సమాజంలో ఎందుకుజరుగుతున్నాయి.వాటి కారణాలను ఎంతోమంది మానసిక విశ్లేషకులు ఒకపక్క చెబుతున్నారు.ఇంకో పక్క మహిళా సంఘాలు ఇవి జరగకుండా ప్రభుత్వం తీసుకుని చర్యలు డిమాండ్ చేస్తూనే ఉంది.టీవీలలో నిరంతరం క్రైమ్ సినిమాలు,సెన్సార్ లేని సినిమాలు,ఫ్రీ డేటా తో ఫోన్లో చూసే పోర్న్ వెబ్సైట్లు ఇవన్నీ యువతను చెడు మార్గం వైపు నెడుతున్నాయి. వీటిపై కట్టడి చేయాలని నిషేధించాలని సమాజంలో ఉన్న అన్ని సెక్షన్స్ ప్రజలు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా, చెవిటోని ముందు శంఖం ఊదినట్టే అవుతుంది.చాలా దేశాలలో ఫారాన్ సైట్లపై నిషేధం ఉంది అసలు మైనర్లు ఫోను చూడడానికి చాలా దేశాల్లో అనుమతి లేదు. అందుకే ఆ దేశంలో ఇలాంటివి జరగడం లేదు.అంతేకాకుండా పాఠ్యాంశాల్లో సెక్స్ విద్య లైంగిక విద్య లాంటి సిలబస్ ఉండాలని విద్యావేత్తలు చెబుతూనే ఉన్నారు.పాఠ్యాంశాల్లో కనీస నైతిక విలువలు బోధన కూడా లేదు.ఇటువంటి వాతావరణంలో పెరిగిన పిల్లలు మహిళలు చూసే దృష్టి కోణం ఇలా కాకుండా ఇంకెలా ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఫారన్ వెబ్సైట్ను నిషేధించాలి. రాష్ట్రాలలో సినిమాలపై టీవీలపై నియంత్రణ ఉండాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది.హోటల్ లను బుల్డోజర్లతో కూల్చినంత మాత్రాన ఈ సమస్యకు పరిష్కారం కాదు. సమాజం నేర పూరితం కాకుండా ప్రభుత్వాలు పై చర్యలను వెంటనే తీసుకోవాలి.మైనర్లపై, మహిళలపై అత్యాచారాలు నివారించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. అందుకే ఇవి రాను రాను ఎక్కువ అవుతున్నాయి. అత్యాచారాల కేసుల్లో సరైన నేర నిర్ధారణ జరగడం లేదు అందుకే ఎంతోమంది శిక్ష నుంచి తప్పించుకుంటున్నారు. మొత్తంగా మహిళలపై జరిగే నేరాలు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.ఈ నేరాలను సీరియస్ గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే శిక్షలు పడేటట్టు కోర్టులు పోలీసులు ప్రవర్తిస్తే కొంతవరకు వీటిని నివారించగలమని సి ఎం ఎస్ భావిస్తుంది.
జ్యోతి,రాష్ట్ర కన్వీనర్
శ్రీదేవి రాధ,కో కన్వీనర్స్
చైతన్య మహిళా సంఘం.

## వెన్నచెడులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ ఘనం

గండీడ్, జూలై 5 (ప్రజాజ్యోతి):
గండీడ్ మండలంలోని వెన్నచెడు గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, మహిళలు, హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదిపర శ్రీ స్వామీజీ, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తమ ప్రసంగాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని కొనియాడారు. హిందూ ధర్మ పరిరక్షణ, స్వరాజ్య స్థాపన, దేశభక్తి, పరాక్రమానికి శివాజీ మహారాజ్ చిరస్మరణీయమైన ఆదర్శమని పేర్కొన్నారు. మొఘల్ పాలకుల అణచివేతకు ఎదురొడ్డి హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. నేటి యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, ధర్మరక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో శివాజీ మహారాజ్ జయజయధ్వానాలు మార్మోగగా, భక్తి, దేశభక్తి వాతావరణం నెలకొంది. ప్రత్యేక పూజలు, శోభాయాత్ర, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి, విగ్రహ దాత సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, గ్రామ సర్పంచ్ నవనీత చెన్నయ్య, బూనేటి మారుతి కిరణ్, కరణం ప్రహ్లాద్ రావు, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, హిందూ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ దాత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ, భావితరాలకు ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర, దేశభక్తి, ధర్మరక్షణ స్ఫూర్తి అందించాలనే సంకల్పంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన శివాజీ యువజన సంఘ సభ్యులకు, గ్రామ ప్రజలకు, దాతలకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నాగర్ కర్నూల్ జిల్లా ఖోఖో సంఘం ఎన్నిక

నాగర్ కర్నూల్ : జులై 05 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఎన్నికలు నాగర్కర్నూల్ పట్టణంలోని మోడల్ స్కూల్లో ఆదివారం జరిగాయని.కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్



అసోసియేషన్, నాగర్ కర్నూల్ జిల్లా డివైస్ కార్యాలయం, తెలంగాణకు ఖో ఖో అసోసియేషన్ ల నుండి ఎన్నికల పరిశీలకులు,ఎన్నికల అధికారిగా బి. సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ఎస్ నిరంజన్ యాదవ్,ఎస్ వెంకటయ్య,జై లక్ష్మి, కిరణ్ కుమార్,బికృష్ణయ్య,ఆర్థిక కార్యదర్శిగా పురం చంద్,ప్రధాన కార్యదర్శిగా రమేష్,రాజు, తులసి రెడ్డి, ఆంజనేయులు, రాధ,యాదయ్య, నీలాబాయి,రవికుమార్,రాఘవులు గౌడ్,మోహన్ లాల్ ఎన్నికయ్యారని.ఈ ఎన్నికలకు జిల్లాలోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,క్రీడాకారులు, క్రీడాభిమణులు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరై నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్ర. కార్యదర్శి విలియం తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవములో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జులై 05:
ఐజ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి చతిస్గడ్ ఇంచార్జ్ ఎస్ ఎ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం ఐజ మండలం కొత్తపల్లి గ్రామంలో కాలేబు సుధాకర్ ల నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో అలంపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ పచర్ల కుమార్ అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న పాల్గొని రిబ్బెన కట్ చేసి ప్రారంభించిన అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల మాజీ సర్పంచ్ లక్మన్న, రవీంద్ర,తూంకుంట వీరేష్ మరియు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి

గద్వాల (ప్రజా జ్యోతి) జులై05:
అర్బన్ ఆదివారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను,ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ కళాశాల వసతి గృహాలను,ఓపెన్ డిగ్రీ విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ,చదువు మధ్యలో ఆపివేసిన విద్యార్థులు కోసం,అనాథ విద్యార్థుల కోసం ఉపయోగపడే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహానికి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రస్తుతం డిఆర్డిఏ కు సంబంధించిన భవనంలో ఉన్నారని ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విషపురుగులు సంచరిస్తున్నాయని, గతంలో విద్యార్థులు విషపురుగులు బారిన పడిన సందర్భాలు కూడా ఉన్నాయనీ తెలిపారు. హిందీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నట్టు తమ దృష్టికితెచ్చారన్నారు.ప్రస్తుతం110 మంది విద్యార్థులు ఉన్న ఈ రెసిడెన్షియల్ లో నాలుగు నుండి 8 తరగతి వరకు మాత్రమే విద్యనుఅభ్యసిస్తున్నారని,సొంత భవనాన్ని నిర్మించితే పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందన్నారు.ఎస్టీ బాలుర వసతి గృహ విద్యార్థులకు ఇప్పటివరకు నోట్ పుస్తకాలు అందలేదని తెలిపారు.బాలుర వసతి గృహం పక్కన ఉన్న మురుగు కాల్వ వల్ల విద్యార్థులు తీవ్ర దుర్వాసన వచ్చి రోగాల బారిన పడుతున్నట్లు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు.జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నదని తక్షణమే నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భవనంలో అక్కడక్కడ పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులకు ఏటువంటి ప్రాణహాని జరిగినా అధికారం యంత్రాంగం, ప్రభుత్వానికి బాధ్యత అని హెచ్చరించారు.ఎస్ సి బాలుర కళాశాల వసతి గృహంలో మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ ప్రారంభించలేదని,తీవ్ర మంచినీటి సమస్య ఉందని విద్యార్థులు తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఓపెన్ డిగ్రీలో కేవలం ఆర్ట్స్ వారికి మాత్రమే క్లాసులు జరుగుతున్నాయని సైన్స్ విద్యార్థులు తరగతుల కోసం మహబూబ్ నగర్ కు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.జిల్లా కేంద్రంలో ఓపెన్ పీజీని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకువస్తే పీజీ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉండదనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, బషీర్,ఎల్లప్ప పాల్గొన్నారు.ధన్యవాదాలతో ఉప్పేర్ నరసింహా సి పిఎం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా వివాహ వేడుక

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం జూలై 05 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జనగాం సమ్మయ్య ప్రధమ కుమారుడు వెంకటాద్రి వధువు ప్రశాంతి.వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల కుటుంబాల్లో జరిగే శుభకార్యాల్లో పాల్గొనడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు నాయకులు--కార్యకర్తల మధ్య ఆత్మీయతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ వివాహ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్. టౌన్ అధ్యక్షులు రంజిత్. ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్. పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు. ఏటూరు నాగారం ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. ములుగు మాజీ జెడ్పి కోఆప్షన్ వాలియాభి సలీం. వార్డు సభ్యులు ఉమ్మగాని రమేష్. నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య. వావిలాల. నరసింహారావు. ఇర్స వడ్ల కిరణ్. గంపల శివ. కర్ల తరుణ్. వంగపండ్ల రవి. పడిదల హనుమంత్. కందుకూరి రతన్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు మండల విద్య వ్యవస్థని నాశనం చేశాయి

## - బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్



**మహాముత్తారం, జులై 5 ప్రజాజ్యోతి :** రాత్రికి రాత్రి మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ను కాటారం మండల కేంద్రానికి తరలించడం మండల విద్య వ్యవస్థని దెబ్బతీయడమే అని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. పలుమార్లు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో అధికారులను కలిసి, హాస్టల్ సందర్శించి కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేసిన కూడా ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోలేదు. పాత భవనంలో ఇన్ని సంవత్సరాల పాటు ఇబ్బందులు పడుతూ విద్యార్థులు విద్యని కొనసాగించడం చాలా బాధ కలిగించింది. విద్యార్థులను పక్క మండలం కేంద్రానికి తరలించారు అంటే ఇక్కడ మహాముత్తారం మండలంలో విద్య వ్యవస్థ వద్దా? ఈ మండలం ప్రజలు విద్యకు దూరం ఉండాల? ప్రభుత్వం మరియు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారం ఉన్న పట్టించుకోలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని విమర్శించారు. మామారుమూల ప్రాంతాల్లో విద్య వ్యవస్థ మీద ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు.ఇప్పటికైన బీసీ హాస్టల్ కొత్త భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ముందు అడుగు వేసి హాస్టల్ భవన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.48 గంటల లోగా ప్రభుత్వం బీసీ హాస్టల్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి,భూమి పూజ కూడా చేయాలని లేని ఎడల బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ బీసీ హాస్టల్ కొత్త భవనం కోసం ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం అని వారు ప్రభుత్వాని హెచ్చరించారు ఈకార్యక్రమంలో బీజేపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. రఫీ మండల ఉపాధ్యక్షులు చాట్ల అంజి బాబు, లింగమల్ల సడువలి రావు, మండల బిజీవైఎం అధ్యక్షుడు అజ్మీర నవీన్ నాయక్,మండల కార్యదర్శులు కిషోర్, అనిల్ రెడ్డి, మండల కోశాధికారి నితిన్ నాయక్, సీనియర్ నాయకులు ఐలయ్య, లచ్చన్న నాయకులు హరీశ్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి


## కలెక్టర్ డా. సత్య శారద






**వరంగల్ కలెక్టరేట్ జులై 05 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలె క్టర్ డా. సత్య శారద బీఎల్ వోలకు సూచించారు. వర్ధన్న పేట, వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన శిక్షణ కార్య క్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు, దరఖాస్తు ల పరిశీలన, ఆన్‌లైన్ నమో దు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి వివరాల ను ధ్రువీకరించి, అర్హులందరి పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# మండల, గ్రామ కమిటీ నూతన అధ్యక్షులకు మంత్రి సీతక్క ఘన సన్మానం



**ఏటూరునాగారం జూలై 05 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన దేవులపల్లి విజయ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన రంజిత్, అలాగే మాజీ మండల అధ్యక్షుడు చిటిమట రఘులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన బాధ్యులు అంకితభావంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి సంస్థాగతంగా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్స వడ్ల వెంకన్న.గుడ్ల దేవేందర్. చిట మట రఘు.వావిలాల చిన్న ఎల్లయ్య. చెన్నూరి బాలరాజు. వసంత శ్రీనివాస్.వావిలాల నర్సింహ రావు. శ్రీను సర్వ అక్షిత్.పొలబోయిన గోపాల్.కిషోర్.గంపల శివ. కర్ల అరుణ. తరుణ్. రతన్. రవి. హనుమంత్. రమేష్. భాగ్య. రాధిక. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.

# విద్యుత్ ఫీల్డ్ స్టాఫ్‌కు రక్షణ-భద్రత పాఠాలు

- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం సంస్థకు, కుటుంబాలకు తీరని లోటు:సీఈ మాధవరావు
- ప్రమాదాల నివారణకే 'వన్ మినిట్ ఆలోచన' కార్యక్రమం
- 5 బ్యాచ్‌లలో 500 మంది సిబ్బందిని 'మాస్టర్ ట్రైనర్లు'గా తీర్చిదిద్దిన సంస్థ




**సంగెం, జూలై 05 (ప్రజాజ్యోతి) :** టీజీఎన్‌పీడీసీఎల్ ములుగు రోడ్డులోని నార్తర్న్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న ఓఎమ్ ఫీల్డ్ సిబ్బందికి రక్షణ మరియు భద్రతా ప్రమాణాలపై నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ మాధవరావు మాట్లాడుతూ, గౌరవ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఫీల్డ్ సిబ్బంది భద్రతకు సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో సిబ్బంది అనుకోని ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సంస్థకు మరియు వారి కుటుంబాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాల నివారణ కోసమే 'వన్ మినిట్ ఆలోచన' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫీల్డ్ సిబ్బంది ఏ పని ప్రారంభించే ముందైనా ఒక నిమిషం ఆలోచించి, ఖచ్చితంగా సేఫ్టీ రూల్స్ పాటిస్తూ రక్షణ పరికరాలతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

?ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డీఈ రాజన్న మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఐదు బ్యాచ్‌లలో వివిధ జిల్లాలకు చెందిన, వివిధ కేడర్ల వారీగా సెక్షన్ల వారీగా మొత్తం 500 మంది సిబ్బందిని ఎంపిక చేసి వారిని 'మాస్టర్ ట్రైనర్లు'గా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రతి బ్యాచ్‌కు 50 మంది చొప్పున శిక్షణ ఇచ్చామన్నారు. క్షేత్రస్థాయిలో సబ్‌స్టేషన్ల నిర్వహణ, డీటీఆర్ మెయింటెనెన్స్, కన్‌స్ట్రక్షన్ లైన్స్ భద్రతతో పాటు అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కాపాడేందుకు 'సీపీఆర్' చేసే విధానం, ప్రథమ చికిత్స మరియు మానసిక ఒత్తిడిని జయించేందుకు సైకాలజీ క్లాసులను అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా బోధించినట్లు వివరించారు. ఏడీ వీరాచారి మాట్లాడుతూ.. వివిధ జిల్లాల నుండి వచ్చిన సిబ్బందికి వసతి, భోజన సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. మొదటి రోజు సబ్‌స్టేషన్, డీటీఆర్ మరియు లైన్స్ మెయింటెనెన్స్ అంశాలపై మంథని ఏఈ సాయి నిఖిల్.. కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ మరియు ఎర్తింగ్ విధానాలపై హన్మకొండ డీఈ విజేందర్ రెడ్డి సమగ్ర శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు ఫీల్డ్‌లో ప్రమాదం జరిగినప్పుడు అత్యవసరంగా ప్రాథమిక చికిత్స, సీపీఆర్ చేసే విధానంపై కేఎమ్‌సీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతాప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియదర్శిని అవగాహన కల్పించారు. అనంతరం, ఫీల్డ్‌లో పనిచేసే క్రమంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళనలను ఎలా అధిగమించాలో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ వివరించారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ మరియు ఆపరేషన్ సేఫ్టీ అంశాలపై వరంగల్ ఎస్ఈ శ్రీకాంత్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. డీఈ రాజన్న పర్యవేక్షణలో అత్యంత క్రమశిక్షణతో జరిగిన ఈ శిక్షణా ముగింపు కార్యక్రమంలో ఎన్‌పీటీఐ సిబ్బంది ఏడీఈ వీరాచారి, ఏఈ వాసవి, జేఏఓ జాన్సన్, ఫోర్‌మ్యాన్ బాబు, ఓఎమ్ స్టాఫ్ నవీన్, అల్తాఫ్, పద్మ, ఆర్టిజన్లు అన్వేష్, సతీష్, ప్రభాకర్ మరియు సిస్టమ్ ఆపరేటర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# తేజశ్రీ నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ వేడుకలలో పాల్గొని ఆశీర్వదించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు



**రాయపర్తి జులై 5 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు రథసారథి బండారి సునీల్ కుమార్ కూతురు తేజశ్రీ నూతన వస్త్రఫల పుష్ప లంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించినఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, అశ్రఫ్ పాషా, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల గణన ఓటరు నమోదు

# ప్రక్రియను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్**



**ఏటూరునాగారం జూలై 05 ప్రజా జ్యోతి :** భారత ఎన్నికల గణన ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్ అన్నారు. మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు. ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఎల్ఏలు, బూత్ ఇన్‌చార్జులు, ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదు సార్ భారత ఎన్నికల గణన సర్వే.ప్రక్రియను ప్రతి బూత్‌లో విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, మార్పులు, చేర్పుల ప్రక్రియలో బిఎల్ఏ.లు ఇంచార్జి లు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల పరిధిలోని వివిధ బూత్‌లకు బూత్ ఇన్‌చార్జులను నియమించారు. నియమితులైన బూత్ ఇన్‌చార్జులు బూత్ నంబర్లు 45, 46, 47: వావిలాల చిన్న ఎల్లయ్య బూత్ నంబర్లు 48, 49, 50, 51: సరికొప్పుల శ్రీను, బండారి లక్కీ బూత్ నంబర్లు 52, 53, 54, 55: పోలబోయిన. గోపాల్, గంపల శివకుమార్ బూత్ నంబర్లు 36, 37 (చల్పాక, అల్లవారి గణపురం): వాసం రాంబాబు బూత్ నంబర్లు 38, 39, 56 (మల్యాల, దొడ్ల కొత్తూరు, షాపెల్లి): కురుసం మహేష్

బూత్ నంబర్లు 41, 42, 43, 44 (శంకరాజుపల్లి, ములకట్ట): రోహిరూ, సప్పిడి రాంబాబు, ఈసం జనార్ధన్, సోదరి రామయ్య

బూత్ నంబర్లు 193, 194, 195 (రామన్నగూడెం, కోయగూడా, ఎల్లాపురం): చెన్నూరి బాలరాజు

బూత్ నంబర్లు 57, 58, 191, 192 (చిన్న బోయినపల్లి, శివాపురం, గోగుపల్లి): చేల వినయ్

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, బూత్ ఇన్‌చార్జులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతం చేయాలని నిర్ణయించారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదిలు బి ఎల్ ఏలు , నాయకులు. ఆర్ టి ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్. ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిట మట రఘు. ఏటూరు నాగారం ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్. పి ఏ సిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు. ములుగు జిల్లా కో ఆప్షన్ సభ్యులు వాలియాబి సలీం సర్పంచ్ గద్దల నవీన్. వావిలాల చిన్న ఎల్లయ్య సర్వ అక్షిత్. వావిలాల నర్సింహ రావు. ఇర్స వడ్ల కిరణ్. పోలబోయిన్ గోపాల్. లక్కీ. ఉమా గాని రమేష్ కృష్ణ. పెద్దన్న. కర్ల తరుణ్. పెద్దిరాజు బాబు. ఖలీల్ ఖాన్. చామర్తి కిషోర్. గంపల శివ. రతన్. తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడ్ జాతరకు తీరని లోటు.. ప్రధాన పూజారి సాంబశివరావు కన్నుమూత

- ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకుల సంతాపం



**ఆత్మకూరు, జులై 5 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరకు ఎన్నో దశాబ్దాలుగా సేవలందించిన ప్రధాన పూజారి గుల్లపెల్లి సాంబశివరావు (65) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. అగ్రంపహాడ్ సమ్మక్క--సారలమ్మ జాతరలో అత్యంత పవిత్రంగా భావించే పసుపు, కుంకుమలను గద్దెలపైకి చేర్చే ప్రధాన ఘట్టానికి సాంబశివరావు ఎన్నో సంవత్సరాలుగా నాయకత్వం వహిస్తున్నారు. జాతర సంప్రదాయాలు, ఆచారాలను యథావిధిగా కొనసాగిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలను అందించడంలో ఆయన విశేష కృషి చేశారు. జాతర నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగేలా సమన్వయం చేయడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైంది. స్థానికంగా మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల భక్తుల్లోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరిస్తూ, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేవారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. పూజారి సాంబశివరావు మృతి పట్ల సహచర పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, భక్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అగ్రంపహాడ్ సమ్మక్క--సారలమ్మ జాతర అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి జాతరకు, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 4 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట జూలై 5 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నాలుగు లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ అనారోగ్యంతో డబ్బు ఖర్చు చేసుకొని ఇబ్బందుల్లో ఉన్న 29వ డివిజన్ కు చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి 4 లక్ష రూపాయల చెక్కులు ఇవ్వడంతో వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 1)సంగిపు అరుణ భర్త సారంగం కి 1,58,400, 1)ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న)కి ? 1,27,600, 3)నెల్లుట్ల మౌనిక (ఇడ్లీ బండి లత) కి (75000o18000) =93000, 4) ఎండి ఫరీదా భర్త యాకూబ్ ?15000. మొత్తం? 3,94,000 చెక్కుల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,తోకల శ్రీనివాస్ వేముల బిక్షపతి,కార్తీక్,కటారి ఉత్తమ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు నమోదు కావాలి

- పోచంపల్లి రాజిరెడ్డి
- ప్రతి ఇంటికీ ఎస్ఐఆర్ ఫామ్‌లు చేరేలా కృషి చేయాలి - పార్టీ కార్యకర్తలు పిలుపు
- మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి



**భీమదేవరపల్లి జూలై 05 ప్రజా జ్యోతి :** మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ఫామ్స్ ప్రతీ ఇంటికీ చేరేలా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఓట రు జాబితా సవరణ పక్రియలో ప్రతీ అర్హుడైన ఓటరు పేరు నమోదుతో పాటు అనర్హుల పేర్లను తొలగించేలా బీఎల్ వోలు బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని ఆయన సూచించారు. ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ సవరణ పక్రియను విజ యవంతం చేయడంలో కాంగ్రెస్ కా ర్యకర్తలు సమన్వయంతో పని చేసిమండలంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు పోకుండా జాగ్రత్త పడాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వర్షాలతో ఇబ్బందులు పడుతున్న కోలా పున్నం

- ఇంటికి 5 రేకులను ఐరన్ పైపులను అందించిన పరుపాటి శ్రీనివాసు రెడ్డి
- జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన నిరుపేద కోలా పున్నం కుటుంబానికి 5 రేకులు, ఐరన్ పైపులు ఆదివారం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 5 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం,మైలారం గ్రామంలోఇటీవల పర్యటించిన సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన కోలా పున్నం తన ఇంటి పైకప్పు కూలిపోయి వర్షాలకు ఇబ్బందులు పడుతున్నామని నిర్మాణానికి రేకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తికి తక్షణమే స్పందించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు 5 రేకులు మరియు ఐరన్ పైపులు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచిన ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయ సామగ్రిని రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ సభ్యులు గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, పోతర్ల సమ్మయ్య, బాధ సంపత్ తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు.

# జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో చెట్ల పాత్ర కీలకం

## - పెద్దపెల్లి జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ మొహమ్మద్ రఫీ



**మహాముత్తారం, జులై 5. ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా బిజెపి మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి దానిని సౌరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడడం అంటే మన జీవితాన్ని మన భవిష్యత్తును కాపాడుకోవడం. ప్రతి ఒక్కరూ నేడు నాటిన మొక్క రేపటి తరాలకు అమూల్యమైన సంపదగా నిలుస్తుంది. వాతావరణంలో ఆక్సిజన్ ను పెంచి కార్బన్డయాక్సైడ్ ను తగ్గించి వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయి. భూగర్భజలాలను సంరక్షించడంలో వర్షాపాతం సమతుల్యంగా ఉండడంలో వర్షాలు సరైన సమయం పడడంలోను మరియు జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వాతావరణ మార్పులు నీటి కొరత వంటి సమస్యలు తగ్గించడం వృక్షాఆరోపణ అత్యంత ప్రభావంతమైన మార్గం మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు . మైనారిటీ మోర్చా నాయకులతో పాటు ఈకార్యక్రమంలో మహాముత్తారం బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణచందర్ ఉపాధ్యక్షులు సడవలి రావు అంజి బాబు. కార్యదర్శి అనిల్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ నాయక్ పసుల శివ నితిన్ నాయక్. కిషోర్. ఐలయ్య. హరీష్. తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపాలెంలో అనుమతి లేకుండా

## వ్యవసాయ పొలంలో చెట్లు నరికివేత







**హత్నూర 5 జూలై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని చింతల్చెరు గ్రామ శివారులో రైతుల వ్యవసాయ భూములలో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మోత్కు దిర్శనము తుమ్మ భారీ వృక్షాలు చెట్లను నరికే వ్యాపారస్తులు చెట్లను నరికివేస్తున్నారు. ఈ చెట్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు స్వచ్ఛ మైన గాలి,ఆక్సిజన్ పీల్చుకోవడం వల్ల ఎంతోమంది మేలు జరుగుతుంటే వృక్షాల వ్యాపారస్తులు భారీ వృక్షాల నరుకుతూ ఉంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వాపోతున్నారు. ప్రజలకు వ్యవసాయ భూములకు ప్రాణ వాయువును ఇచ్చే చెట్ల ను అటవీశాఖ నుండి కానీ ఈ చెట్లను నరికెందుకు అనుమతులు పొందలేదని తెలుస్తుంది. ఇప్పటికైన చెట్లను నరికిన వారి పైన సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్
కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన
అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబా



**జహీరాబాద్, జూలై 05( ప్రజాజ్యోతి న్యూస్)** జూలై నెల 20 నుండి జరగబోయే పార్లమెంట్ సభలో మహిళా బిల్లును ప్రవేశ పెట్టెవిధంగా ఒత్తిడి పెంచేల కారిక్రమాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా పాల్గొనడం జరిగింది. తదనంతరం అస్మాతో ప్రత్యేకంగా జాతీయ అధ్యక్షురాలు సమావేశమై నియోజకవర్గంలో జరుగు తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకొని మరిన్ని చేపట్టవలసిన సంస్థాగత పనులు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఇంటింటికి చెర్చాలని మహిళా సాధికారత కార్యక్రమాల గురించి వివరించడం మరియు బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి మార్గదర్శనం చేశారు. ఇది వరకు చేస్తున్న కారిక్రమాల కొరకు అభినందించారు.

## నీటి సమస్య పరిష్కరించండి

★ అధికారుల నిర్లక్ష్యంపై అబ్బాయిపాలెం మహిళల ఆందోళన



**మరిపెడ, జూలై5 (ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో గత ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యపై ఆదివారం గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని నాలుగో వార్డులో తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికిసమస్యనుతీసుకెళ్లారు. మహిళలు మాట్లాడుతూ.. గ్రామంలో పైప్‌లైన్ సౌకర్యం ఉన్నప్పటికీ ప్రధాన వాల్వ్ మెయిన్ వాల్వ్ మార్చి నీటి ఒత్తిడి ప్రెషర్ పెంచాలని పలుమార్లు గ్రామపంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి,సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దీంతో ఇళ్లలో తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,నీటి నిల్వ ట్యాంకులు ఖాళీగా ఉంటున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా సీపీఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు నెలల తరబడి తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రధాన వాల్వ్ మార్పు చేసి,నీటి సరఫరాను పునరుద్ధరించి గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో వంగూరు ఉప్పలయ్య, ఉప్పలమ్మ, తిప్పర్తి మైసమ్మ జిన్నా ఉపేంద్ర, సోమయ్య, ధనమ్మ, మైసయ్య,తీగల పూలమ్మ, భిక్షం, గంగ రాము, సుజాత, సైదులు, జ్యోతి,యాకయ్య తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

కల్హేర్ మండల కేంద్రంలోని పాత కమ్యూనిటీ

## హెల్త్ సెంటర్ భవనం ప్రమాదకర స్థితిలో బస్తీ దవాఖాన సిబ్బంది

★ భయాందోళనల మధ్య సేవలు

**కల్హేర్. 5.జూలై ప్రజాజ్యోతి** పగుళ్లు, ఊడిపోతున్న పైకప్పు, దెబ్బతిన్న వాష్‌రూమ్‌ల మధ్య బస్తీ దవాఖాన సేవలు కొనసాగుతున్నాయి; వెంటనే తనిఖీలు చేసి భవనాన్ని కూల్చివేయాలా లేదా పునరుద్ధరించాలా నిర్ణయించాలని స్థానికుల డిమాండ్.

**వార్తా కథనం:**
కల్హేర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనం ప్రస్తుతం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 ఏళ్లకు పైబడిన ఈ భవనం పైకప్పు, గోడలు, పెచ్చులు దెబ్బతిని ఎప్పుడైనా కూలే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. అయినప్పటికీ అదే భవనంలో బస్తీ దవాఖాన నిర్వహిస్తూ వైద్యసిబ్బంది భయభయంగానే విధులు నిర్వర్తిస్తున్న పరిస్థితి నెలకొంది. భవనం లోపల నాలుగు వాష్‌రూమ్‌లు పూర్తిగా అస్తవ్యస్తంగా మారినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపోవడం, గోడలపై పగుళ్లు కనిపించడం,





ఇతర మరమ్మతులు లేకపోవడం వల్ల భవనం మరింత ప్రమాదకరంగా మారిందని వారు అంటున్నారు. ఏ సమయంలో ఏ భాగం కూలుతుందోనన్న భయంతో బస్తీ దవాఖాన సిబ్బంది, అక్కడికి వచ్చే రోగులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ భవనాన్ని తక్షణం పరిశీలించి సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. భవనాన్ని పూర్తిగా కూల్చివేయాలా లేదా పైకప్పును తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలా అనే అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే తక్షణ మరమ్మతులు చేసి భవనాన్ని సురక్షితంగా వినియోగంలోకి తేవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ఆరోగ్య సేవలకు కేంద్రంగా ఉన్న బస్తీ దవాఖాన ఇటువంటి ప్రమాదకర భవనంలో కొనసాగడం సరికాదని, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఏ క్షణమైనా అపాయం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం భవనం దుస్థితి, సిబ్బంది భయం, ప్రజల ఆందోళన కల్హేర్ మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

## అందోల్ నియోజకవర్గంపై బీజేపీ ఫోకస్

**అందోల్, (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ప్రత్యేక ఇన్‌చార్జిలను నియమిస్తూ పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టింది. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉ



ంచుకుని గ్రామస్థాయి నుంచి పార్టీని చురుకుగా మార్చడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పవన్



- మండలాల వారీగా ఇన్‌చార్జిల నియామకం
- సంస్థాగత పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం..
- స్థానిక సంస్థల ఎన్నికలే తొలి లక్ష్యం

ముదిరాజ్‌ను అందోల్‌–జోగిపేట మండలాల ఇన్‌చార్జిగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ కమిటీలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలను మరింత చురుకుగా మార్చడంతో పాటు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని పవన్ ముదిరాజ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీని బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచడం, యువత, మహిళలు, రైతులను పార్టీతో అనుసంధానం చేయడం తమ ప్రాధాన్యత అంశాలని చెప్పారు. “భవిష్యత్తు బీజేపీదే” అనే నమ్మకంతో పార్టీ విస్తరణకు కృషి చేస్తామని వెల్లడించారు. కాగా, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అందోల్ నియోజకవర్గంలోని మిగతా మండలాలకు కూడా ఇన్‌చార్జిలను నియమించారు. వట్టిపల్లి మండలానికి భూమయ్య, రాయికోడ్‌కు చంటి ప్రభు, చౌటకూర్‌కు వెంకట నరసింహారెడ్డి, రేగోడ్‌కు చంద్రశేఖర్, అల్లాదుర్గ్‌కు యశ్వంత్, టేక్మాల్‌కు ప్రభాకర్ గౌడ్, పుల్కల్‌కు జగన్నాథం, మునిపల్లికి కొండాపూర్ జగన్‌లను నియమించారు. ఈ నియా మకాలతో నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకునే అవకాశముందని బీజేపీ నాయకులు భావిస్తున్నారు. ప్రతి మండలంలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసి, రానున్న ఎన్నికల్లో పార్టీకి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కొత్త బృందం పనిచేయనుంది.

## సంగారెడ్డిలో కంటైనర్ లారీ బీభత్సం

★ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.. ఒకరు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సదాశివపేట పట్టణ బైపాస్ వద్ద 65వ జాతీయ రహదారిపై ఒక కంటైనర్ లారీ ఊహించని విధంగా బీభత్సం సృష్టించింది. అతివేగంతో వచ్చిన లారీ నియంత్రణ కోల్పోయి, రహదారిపై వెళ్తున్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అత్యంత భయానకంగా



మారింది. సంగారెడ్డి వైపు నుంచి జహీరాబాద్ వైపు అత్యంత వేగంగా దూసుకుపోతున్న కంటైనర్ లారీ.. ఒక్కసారిగా సదాశివపేట బైపాస్ వద్దకు రాగానే అదుపు తప్పింది. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను వరుసగా



ఢీకొంటూ ముందుకు వెళ్ళింది. ఈ క్రమంలో ఒక కారు, ఒక ట్రాక్టర్‌తో పాటు మూడు ద్విచక్ర వాహనాలను కంటైనర్ లారీ ఘోరంగా ఢీకొట్టింది. లారీ వేగానికి బైక్‌లు, కారు పూర్తిగా



ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు భయాందోళనలతో పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం తక్షణమే ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం

★ కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**తొర్రూరు, జులై 5 (ప్రజాజ్యోతి)** సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ భవన్‌లో సీపీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభ సందేశం అందించారు. శిక్షణ తరగతులకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధాంతపరమైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన రాజకీయ చైతన్యం అవసరమని అన్నారు. పార్టీ నాయకులు సమాజంలోని మారుతున్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ అయోధ్య రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకొని ఆలయం నిర్మించిన తర్వాత భక్తులు ఇచ్చినటువంటి విలువైనటువంటి కానుకలు డబ్బులు వెండి ఇటికలతో సహా అక్రమంగా ట్రస్ట్ పేరుతోటి కాల్ చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం ఇదేనా హిందుత్వం అని ప్రశ్నించారు చివరకు ఆర్టిఐ ఆక్ట్ కింద సమాచారం అడిగినా కూడా ఇవ్వకుండా ప్రభుత్వ పరిధిలో లేదని అది ట్రస్ట్ అని దాంట్లో యూపీ ప్రభుత్వం గానీ కేంద్రం గాని తలదోష బోధని మాట్లాడడం దొంగలకు కొమ్ము కాయడమేనని అన్నారు ప్రజలు గమనించి భక్తులే ఇప్పుడు తిరగబడతా ఉన్నారని తక్షణమే అయోధ్య రామ మందిరంతో సహా కేదార్నాథ్లో కూడా అవినీతి జరిగినట్టు వస్తున్నటువంటి నేపథ్యంలో వీటిపైన విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం తెలుసా గాని కేంద్ర ప్రభుత్వం గానీ యూపీ ప్రభుత్వం గానీ అవినీతి జరిగిన ట్రస్ట్ చైర్మన్ తో సహా సభ్యుల పైన కఠిన చర్యలు తీసుకొని అవినీతి తమను కక్కించకపోతే సిపిఐ దేశవ్యాప్త ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు సిపిఐ పార్టీ పూనుకో పోతా ఉన్నది అనంతరం వివిధ అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ‘మార్క్సిజం -- సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత’ అంశంపై కామ్రేడ్ మధుకర్, ‘తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం -- పర్యవసానాలు’ అంశంపై కామ్రేడ్ బీఎస్ఆర్ మోహన్ రెడ్డి, ‘మతం,



మతోన్మాదం -- లౌకికవాదం -- కేంద్రంలో అమలవుతున్న హిందుత్వ ఎజెండా’ అంశంపై కామ్రేడ్ ఉమా మహేష్ బోధనలు నిర్వహించి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి, జిల్లా సహాయ కార్యదర్శులు బి. అజయ్ సారథి, నల్లు సుధాకర్, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెరా విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడ్ల సాంబా లక్ష్మి, పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, పాండురంగా చారి, నెల్లూరి నాగేశ్వరావు, తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శులు గణపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేడ్ రహదారుల అభివృద్ధికి

## రూ.204.95 కోట్లు మంజూరు

★ 29 రహదారి అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఆమోదం
★ ఆర్అండ్‌బీ ద్వారా రూ.137 కోట్లు
★ పంచాయతీ రాజ్ ద్వారా రూ.67.95 కోట్లు
★ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 5:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని 29 రహదారి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.204.95 కోట్ల మంజూరు చేసినట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ప్రధాన రహదారుల అభివృద్ధి, ప్రయాణ సౌకర్యాల మెరుగుదల కోసం ఆర్అండ్‌బీ పథకం కింద రూ.137 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత, లింక్ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కోసం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ.67.95 కోట్ల మంజూరు చేసి నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో చాలాకాలంగా అధ్వాన్నంగా ఉన్న రహదారుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిరంతరం కృషి చేయడం వల్లే ఈ భారీ నిధులు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ 29 రహదారి పనులు పూర్తయితే నియోజకవర్గ ముఖచిత్రం మారడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రులకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే అన్ని పనులకు శంకుస్థాపనలు చేసి, నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

రహదారుల

## అభివృద్ధికి నిధులు మంజూరు

★ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డీ ప్రత్యేక ధన్యవాదాలు



**కల్హేర్. 5.జూలై. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని నియోజకవర్గంలోని, మొత్తం 29 రహదారి పనులకు రూ.204.95 కోట్లు ఆమోదపడ్డాయి. ఆర్బీ శాఖ (హేజే. ఏ.ఎం) ద్వారా రూ.137 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.67.95 కోట్లు లభించనున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి. ప్రత్యేక ధన్యవాదములు. కల్హ ర్ సిర్గాపూర్ మండల గ్రామ ప్రజలు. స్థానిక ప్రజా నాయకులు తెలుపుతున్నారు. ఈ నిధుల ద్వారా నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు మరియు గ్రామీణ మార్గాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, రోడ్లు నిర్మాణం పూర్తికాగానే గ్రామీణ రాకపోకలు సులభతరం అవుతాయని, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర రంగాలకు అనుకూలంగా మారుతుందని తెలిపారు. చాలా కాలం నుంచి ఉన్న రోడ్ల సమస్యలకు దీన్ని శాశ్వత పరిష్కారంగా చూడవచ్చని స్థానికులు ఆశాభా వం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపూర్‌లో

## సీసీరోడ్డు పనులకు శ్రీకారం



**రాయికోడ్ జూలై 5(ప్రజాజ్యోతి):** మునిపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ల్యాగల అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొయిదొద్దీన్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ పటేల్, గోపులరం మాజీ ఎంపీటీసీ పాండు, గోపులరం సర్పంచ్ మల్లేష్, ఇబ్రహీంపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అలీ, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే వార్డు బాట



**గజ్వేల్ జూలై 05 (ప్రజా జ్యోతి):** గ్రామంలో సమస్యల పరిష్కారం కోసమే వార్డు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ సర్పంచ్ రజిత పరుశురాం తెలిపారు. ఆదివారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో సర్పంచ్ రజిత పరుశురాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వార్డుబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే వార్డు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ప్రతి ఆదివారం గ్రామంలో వివిధ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే సంబంధిత అధికారుల దృష్టి తీసుకపోయి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే వివరాలు కూడా తెలుసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడమే తమ లక్ష్యం అన్నారు. వానకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. అంతర్గత రోడ్లు బురదమయం ఉంటే వెంటనే అక్కడ మట్టి పోయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళలు, యువకులు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నీరజ కరుణాకర్, అశోక్, ఆంజనేయులు, లక్ష్మి నర్సింలు, నాయకులు మహేందర్ రెడ్డి , భూపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదరని కలిసిన ప్రజా ప్రతినిధులు నాయకులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 05 :** ప్రజా ప్రభుత్వంలో భాగంగా గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన ఆయా గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఆధ్వర్యంలో ఆదివారం నాడు ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శివ్వంపేట మండలానికి చెందిన సర్పంచులు ముఖ్య నాయకులు మంత్రి దామోదరను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ వారితో మాట్లాడుతూ, తనను కలవడం సంతోషకరంగా ఉందని శివ్వంపేట మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం



ద్వారా పూర్తి సహకారం అందిస్తానని, ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను, ప్రజలందరికీ వివరించే బాధ్యత ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులపై ఉందని, మంత్రి దామోదర వారికి సూచించారు. రేవంత్ రెడ్డి, ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, మంత్రి దామోదర గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సుధీర్ రెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కమలా పుల్ సింగ్, సర్పంచులు, దొంతి రెడ్డి అరుణ రెడ్డి, కుమ్మరి హైమావతి ఆంజనేయులు, వరాల గణేష్, బుర్ర మురళి గౌడ్, కండెగారి ఆంజనేయులు, అయ్యంగారి యాదగిరి, లక్ష్మీ దుర్యా నాయక్, ఈసారపు రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

**చేర్యాల, జూలై 05(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంత ఇల్లు నిర్మాణ కల సాకారమవుతుందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం చేర్యాల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో నర్ర రమేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి కొమ్మూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఏ ప్రభుత్వ హయాంలోనూ పేదలకు సొంత ఇల్లు నిర్మించుకునేలా సరైన సహకారం అందలేదని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న నర్ర రజిత-రమేష్ దంపతులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## ధాన్యం కొనుగోళ్లలో
## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి

**మిరుదొడ్డి, జూలై 5, (ప్రజాజ్యోతి):** వడ్ల ధాన్యం కొనుగోళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి ఆరోపించారు. ఆదివారం మిరుదొడ్డిలోని తన స్వగృహంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో చోటుచేసుకున్న అవకతవకలపై అధికారుల కనుసన్నల్లోనే వ్యవహారం సాగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వెలుగుచూసిన ఘటనను చూస్తే, ఇతర కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే తరహా అక్రమాలు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. రైతులను భయభ్రాంతులకు గురిచేసి అధిక తూకం నమోదు చేయడంతో పాటు బినామీ పేర్లు సృష్టించి, ట్రాక్ షీట్ల ద్వారా రైతుల ధాన్యాన్ని విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అల్వాల్ కొనుగోలు కేంద్రంలో 109 క్వింటాళ్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించిన ఘటనలో



అధికారుల ప్రమేయం ఉందని పేర్కొన్నారు. అల్వాల్ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తుమ్మల బాలరాజు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి. హైమాద్ , బిఆర్ఎస్ జిల్లా నాయకులు లింగం, రాములు, నగేష్ రెడ్డి, వెంకటయ్య, మల్లయ్య, శేఖర్, ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి వద్ద కారు బోల్తా

● స్వల్ప గాయాలతో బయటపడిన ప్రయాణికులు



**కొండపాక జూలై 5( ప్రజాజ్యోతి):** -సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ కారు ఆదివారం తిమ్మారెడ్డిపల్లి గ్రామ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

## సీఎం సహాయనిది నిరుపేదలకు వరం

● సర్పంచ్ పంజా స్వామి





**దౌల్తాబాద్, జూలై 05 (ప్రజాజ్యోతి)** సీఎం సహాయనిది నిరుపేదలకు వరమని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదేశాల మేరకు మరికంటి లక్ష్మి భర్త భాస్కర్ కు 15 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును అందజేసేమన్నారు. అలాగే నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన జనగామ మల్లారెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూసపల్లి కుమార్, గాడి రాజు, బాల్ రెడ్డి, శ్రీశైలం ,కొండల్ రెడ్డి, కనకయ్య ,యాదయ్య, రవి ,కాంతు ,రాములు, దుర్గారెడ్డి, కనకయ్య, చంద్రం ,పోశయ్య ,దశరథం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్నూరు
## కాపు సంఘం అధ్యక్షుడు రాజులకు ఘన సన్మానం

**మిరుదొడ్డి, జూలై 5, (ప్రజా జ్యోతి ):** సిద్దిపేట జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గురప్ప రాజులు (పోలీస్ రాజులు)ను మండల పరిధిలోని అల్వాల్ గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన జిల్లా సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్వాల్ గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ, జిల్లా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ మున్నూరు కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి గురప్ప రాజులు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గురప్ప రాజులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లి ప్రతి సభ్యుని సంక్షేమం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం

● భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి
● ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేత ● దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి జూలై 05 ( ప్రజా జ్యోతి )** నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి దుబ్బాక నియోజకవర్గం కు నిధులు మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గం నార్సింగ్ మండలానికి ఎమ్మార్వో కార్యాలయ భవనం, రాయపోల్, అక్బరుపేట్ భూంపల్లి, నార్సింగ్ మండలాలకు ఎంపీడీవో కార్యాలయ భవనాలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి పంచాయతీ రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించిన



పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందేలా, దుబ్బాక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ఆర్వీఎం ఆధ్వర్యంలో అత్యవసర వైద్య
## సేవలపై అవగాహన సదస్సు




**ములుగు, జూలై 5 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి సమీపంలో గల ఆర్వీఎం కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్యయాకయ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా శామీర్పేట సమీపంలోని బీసీ రాయల్ హాల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి అత్యవసర చికిత్సలు అందించే వైద్య సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాం కళాశాల డీన్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా అత్యవసర మరియు ఆక్టివిటీ కేర్ సమ్మిట్ కార్యక్రమాన్ని ఆర్వీఎం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించగా జవీజ వేలూరు, కిమ్స్, నిమ్స్, అపోలో,నా××మీా బీబీనగర్ వంటి ప్రముఖ ఆస్పత్రులకు చెందిన అత్యవసర చికిత్సలు అందించే వైద్యుల తో పాటు పక్క రాష్ట్రాల కు చెందిన వైద్యులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి ఆర్వీఎం వైద్య కళాశాల తో పాటు రాష్ట్రంలోని ఆయా వైద్య కళాశాలలో అత్యవసర సేవలందించడానికి విద్యను అభ్యసిస్తున్న పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమంలో గుండె, గర్భిణీ స్త్రీలు, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రోగులకు అత్యవసర సమయంలో మనోధైర్యాన్ని నింపుతూ చికిత్సలు అందించే విధానం గూర్చి సదస్సు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్వీఎం డైరెక్టర్ డా,గోపికృష్ణ, ఆర్వీఎం ఐఎం ఆర్ సి డైరెక్టర్ డా,నరసయ్య, బీబీనగర్ అరోరా ఏఐఐఎంఎస్ డా,అభిషేక్, రాయల్ హాస్పిటల్ యూకే డా,వెంకటరామరాజు, మామ్ అసిస్టెంట్ ఈడి నిమ్స్ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశిమా శర్మ, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటా

● 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా

**చేర్యాల, జూలై 05(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన బస్వరాజు రాజయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షరీఫా బేగం బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం, 10 కేజీల నూనెను అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని, వార్డు ప్రజలకు ఏ ఆపద వచ్చినా అందరికంటే ముందు ఉంటానని ఈ సందర్భంగా కౌన్సిలర్ షరీఫా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాజా, కాటం మల్లేశం, బుట్టి యాదగిరి, పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్, శనిగారి భిక్షపతి, మాచర్ల వెంకట్, బస్వరాజు యాదగిరి, శనిగారి లక్ష్మణ్, రాజేష్, బస్వరాజు కనకయ్య, పోషయ్య, గుర్జకుంట అంజయ్య, పుషవ్వ తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననాటి మిత్రుడికి రూ.53,500 వేలు ఆర్థికసహాయం

**గజ్వేల్ జూలై 05 (ప్రజా జ్యోతి):** జగదేవపూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన తిమ్మాపురం కృష్ణ గౌడ్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం ఇదితమే. ఆదివారం విషయం తెలుసుకున్న 2005-2006 బ్యాచ్ కి చెందిన బాల్య మిత్రులు తమ చిన్ననాటి మిత్రుడి మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబానికి అండగా నిలిచారు. బాల్య మిత్రులు మానవత్వాన్ని చాటుతూ మిత్రులందరూ కలిసిరూ. 53,500 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కష్ట సమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడం నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబానికి తమ వంతు



సహాయం అందించడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ ఇంటర్, డిగ్రీ హాస్టళ్లలో ఎస్ఎఫ్ఐ సర్వే

**గజ్వేల్ జూలై 05 (ప్రజా జ్యోతి):** గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ ఇంటర్, డిగ్రీ హాస్టళ్లలో నీటి సదుపాయం కల్పించాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శి సుద్దాల వంశీ, కోనేరు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లో ఉన్న ఇంటర్, డిగ్రీ హాస్టళ్లలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలు, హాస్టళ్ల లోని మౌలిక సదుపాయాలు, భోజన నాణ్యత విద్యార్థులకు తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్ సౌకర్యాలు, మరుగుదొడ్లు, పలు అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. హాస్టల్లో సరైన మెయింటెనెన్స్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్టల్లో ఉన్న పలు సమస్యల పైన మెయింటెనెన్స్ పైన ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన వసతి, పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ఎస్ఎఫ్ఐ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చరణ్, వినీల్, మహేష్, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

**కొండపాక జూలై 5 (ప్రజా జ్యోతి ):** -కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. అదివారం ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. హైదరాబాదు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న వాహనాల సంఖ్య పెరిగింది. ఆదివారం కావడం అలాగే శుభకార్యాలు ఉండడంతో సిద్దిపేటకు వచ్చేవారు ఉదయం వాహనాల రద్దీ పెరిగింది. అలాగే సాయంత్రం పూట హైదరాబాదుకు వెళ్లే సమయంలో వాహనాల రద్దీ బారులు తీరాయి.



## బూత్ స్థాయిలో పటిష్టంగా పనిచేయాలి

- ఎస్ఐఆర్‌లో బీఎల్‌ఏల పాత్ర కీలకం
- బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ



**చేవెళ్ల జూలై 05(ప్రజా జ్యోతి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) పాత్ర అత్యంత కీలకమని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ అన్నారు. బూత్ స్థాయిలో సమర్థంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఒక్క ఓటు కూడా తప్పుగా నమోదు కాకుండా చూడాలని, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, డూప్లికేట్ ఓట్ల సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని బీఎల్‌ఏలకు సూచించారు. తమకు కేటాయించిన బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి బూత్‌లో బీజేపీని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలపడితేనే తెలంగాణలో జరిగే రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని పత్తి సత్యనారాయణ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రతి అర్హులైన ఓటరుకు ఇన్యూమరేషన్ ఫారం అందేలా చూడాలి

- తిమ్మాపూర్ మూడో వార్డ్ మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్
- తిమ్మాపూర్ లో ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారమ్ ల పంపిణీలో పాల్గొన్న కోస్గి శ్రీనివాస్



**కొత్తూర్ జులై 05 (ప్రజా జ్యోతి) :** ప్రతి అర్హులైన ఓటరుకు ఇన్యూమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని తిమ్మాపూర్ మూడో వార్డ్ మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో జరుగుతున్న ఎన్యూమరేషన్ పంపిణీ ప్రక్రియను తిమ్మాపూర్ మూడో వార్డ్ మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారులు పేర్లు స్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించి, ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన ప్రెసిడెంట్ కోస్గి యాదయ్య,కోస్గి దశరథ్,బిఎల్ఓ సునీత,పట్నం చంద్రయ్య,కోస్గి జంగయ్య,కోస్గి రాజు,బూరుగుల జంగయ్య,కోస్గి యాదమ్మ,పట్నం కమలమ్మ,కోస్గి మహేష్,కోస్గి బాలు,కోస్గి శ్రీనివాస్,చిన్న,కోసిగి జనార్ధన్,జి కుమార్,తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పరిశీలించిన ముద్దం నర్సింహ యాదవ్

- ఇంటింటికీ ఫారాలు చేరేలా చర్యలు తీసుకోవాలి.. ఓటరు జాబితా నవీకరణలో ప్రజలు సహకరించాలని పిలుపు





**బోయిన్ పల్లి,జూలై 05 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కొనసాగుతున్న (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా పంపిణీ అవుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, బి ఎల్ ఓలు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు కూడా తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన పత్రాలతో కలిసి సంబంధిత బి ఎల్ ఓ లకు సకాలంలో అందజేసి ఓటరు జాబితా నవీకరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముద్దం నర్సింహ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి: మన్నే రాజు



**కుత్బుల్లాపూర్ జూలై 5(ప్రజా జ్యోతి) :** సాయిబాబా నగర్ డివిజన్ అపురూప కాలనీలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ మన్నే రాజు మాట్లాడుతూ, గ్రామ దేవతగా భక్తుల ఆరాధనలను అందుకుంటున్న శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సామరస్యం మరియు సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి , అపురూప కాలనీ ప్రెసిడెంట్ తిప్పారెడ్డి సీతారాం రెడ్డి, రామకృష్ణ , మోహన్ , వేణు రెడ్డి , కంచ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ వైర్లలో చిక్కుకున్న జింకకు ప్రాణదానం

- ఎన్కేపల్లి గ్రామస్తుల అప్రమత్తతతో సురక్షితంగా రక్షణ
- గ్రామస్తుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు.. చికిత్స కోసం అటవీ శాఖ కార్యాలయానికి తరలింపు



**మోమిన్‌పేట్, జూలై 5 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం ఎన్కేపల్లి గ్రామ పరిధిలో పంట పొలానికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ వైర్లలో చిక్కుకుని కదలలేని స్థితిలో ఉన్న ఓ జింకను గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. గ్రామ శివారులోని ఓ వ్యవసాయ చేనుకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ వైర్లలో జింక కాలు చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అటుగా వెళ్లిన స్థానికులు గమనించి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అత్యంత జాగ్రత్తగా ఫెన్సింగ్ వైర్ల నుంచి జింకను విడిపించారు. అనంతరం జింకకు ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి వైద్య పరీక్షలు మరియు సంరక్షణ కోసం అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. గ్రామస్తుల అప్రమత్తత, అటవీ శాఖ అధికారుల వేగవంతమైన చర్యల వల్ల మూగజీవి ప్రాణాలు దక్కాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అడవి జంతువులు ఆహారం, నీటి కోసం గ్రామాల సమీపంలోని వ్యవసాయ పొలాల వైపు వస్తున్న నేపథ్యంలో రైతులు ఏర్పాటు చేసే ఫెన్సింగ్ వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అడవి జంతువులు కనిపించినప్పుడు వాటికి ఎలాంటి హాని కలిగించకుండా వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





**పరిగి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని,మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. దేవాలయాల పునర్నిర్మాణం, కొత్త దేవాలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం సమాజ బాధ్యత అని అన్నారు. ఆలయ వ్యవస్థాపకులు, శాశ్వత చైర్మన్ పాలాది శ్రీనివాస్ గుప్తా 19 సంవత్సరాలుగా నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులను గత రెండు నెలలుగా రాత్రింబవళ్లు శ్రమించి పూర్తి చేయడంలో విశేష కృషి చేశారని ఎమ్మెల్యే ప్రశంసించారు. అలాగే ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులు, దాతలు, కమిటీ సభ్యుల సేవలను అభినందించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు, శాశ్వత చైర్మన్ పాలాది శ్రీనివాస్ గుప్తా సహ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వాములకు అన్నదానం వడ్డించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు,మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి, జూలై 05 (ప్రజాజ్యోతి) :**

పరిగి పట్టణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల ఒకేచోట విద్యను అందించాలనే లక్ష్యంతోప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తుందని, విద్యతో పాటు ఆటలు , టెక్నాలజీని అందిపుచ్చుకునేలా వసతులు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. పరిగిలో నిర్మాణంలో ఉన్న ఈ పాఠశాల పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరంలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్మన్ రంజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రాములు, కౌన్సిలర్ అఖిల, బాదం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం గంప జాతర నిర్వహించిన కొర్విచేడ్ గ్రామస్తులు








- వర్షాలు మంచిగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలి
- శ్రీ మల్లయ్య స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న
- సర్పంచ్ యువ నాయకుడు పోలీస్ నవీన్ రెడ్డి

**బషీరాబాద్ జులై 05 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్వి చేడ్ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆదివారం సాంప్రదాయబద్ధంగా గంప జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవాలయం శ్రీ మల్లయ్య స్వామి టెంపుల్ దగ్గరికి బ్యాండ్, డప్పులతో గ్రామ పెద్దలు యువకులు మహిళలు భారీ ఎత్తున ఊరేగింపుతో దేవాలయానికి చేరుకొని.

శ్రీ మల్లయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహించి గ్రామానికి మంచి వర్షాలు కురవాలని ప్రార్థించారు. ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ యువ నాయకుడు పోలీసు నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అనుకూలంగా వర్షాలు కురిసిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషలతో ఉండాలని ఆకాంక్షించారు. వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలకు గ్రామస్తులకు యువకులకు మహిళలకు సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డ్ మెంబర్ వెంకటరెడ్డి సాయిరెడ్డి పరశురాం రాజు శ్రీనివాస్ గ్రామస్తులు గ్రామ పెద్దలు రైతులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరు



**కుత్బుల్లాపూర్ జులై 5(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ని శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం నిరంతరం అందిస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బట్ట పాల కృష్ణ, సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్,కుత్బుల్లాపూర్ కురుమ సంగం చైర్మన్, బి. నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నర్సింహా, రమేష్, సలహాదారులు ఎన్. పెంటయ్య, నగేష్, ప్రతాప్, అంజయ్య, సెలవోజీ జి,సత్తయ్య,అధ్యకులు, నార్లకంటి బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్రశేఖర్, బి యాదగిరి, సి నాగేందర్, ఎన్, విజయకృష్ణ,రామకృష్ణ జనరల్ సెక్రటరీ సి.మహేందర్,జాయింట్ సెక్రటరీ ఎన్. శంకర్, జి. మధు, ఎన్. బాలకృష్ణ, ఎన్. బీరప,ట్రెజరర్, ఎన్. జగదీష్, మహిళా సెక్రటరీ కే.లక్ష్మి మరియు కురుమ సంగం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రం అందజేత



**కోడంగల్ జులై 5 ప్రజా జ్యోతి :** మా ప్రియతమ నాయకుడు తిరుపతి రెడ్డి మీద అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.... ఖబర్దార్ BRS నాయకుల్లారా ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి శీను మాట్లాడుతూ 20 ఏళ్ల ప్రజా జీవితంలో మచ్చలేని నాయకుడిగా తన ప్రస్తానని కొనసాగిస్తున్న శ్రీ ఏనుమల తిరుపతి రెడ్డి మీద మరియు కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి మీద వేరుశనగ పల్లీల విషయంలో డబ్బులు తీసుకున్నారని నిరాధారమైన ఆరోపణలు చేసి వారి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన టిఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు పత్రం అందించడం జరిగిందని చెప్పారు కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దస్తప్ప, మాజీ సర్పంచ్ నర్సింలు, షకీల్ మహమ్మద్, సాయిలు, శ్రీనివాస్, అశోక్ గౌడ్, రవితేజ, రవి కుమార్, బీమ్ రెడ్డి, భాస్కర్, ఉద్దపు రెడ్డి, అంజి గుండేపల్లి, వెంకటప్ప, ఆంజనేయులు, రామ్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయాలలో మానసిక ప్రశాంతత లభిస్తుంది...

కొలుకుల జై హిందు



**కుత్బుల్లాపూర్ జులై 5(ప్రజా జ్యోతి) :** ఆలయాలను సందర్శించుకోవడం వలన మానసిక ప్రశాంతత తో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందని కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీలో పోచమ్మ దేవాలయంలో దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన మరియు అమ్మవారి కళ్యాణం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్. మల్లేష్ గౌడ్. అరుణ్ రెడ్డి ప్రవీణ్ గుప్తా అప్పల శీను. శ్రీకాంత్ రెడ్డి. శ్రీకాంత్. రాజ్ కుమార్. ఆంజనేయులు. బాలు యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ఓటరు చైతన్యం అవసరం: జంపన ప్రతాప్

న్యూ బోయినపల్లిలో ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ.. జూలై 24లోపు పూర్తి చేసి బి ఎల్ ఓలకు అందజేయాలని సూచన

**బోయిన్ పల్లి, జూలై 05 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి ఓటరు చైతన్యవంతంగా వ్యవహరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా న్యూ బోయినపల్లి పెన్షన్ లైన్, నేతాజీ నగర్, కడక్‌పుర ప్రాంతాల్లో ఆదివారం బీఎల్వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిగా నింపి, భారత ఎన్నికల సంఘం సూచించిన అవసరమైన రుజువు పత్రాలను జత చేసి జూలై 24లోపు సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయాలని ఓటర్లకు సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఎన్నికల అధికారి గుప్తా, బి ఎల్ ఓ మంజు, కాంగ్రెస్ నాయకులు మారుతి గౌడ్, సదానంద్, శరత్, ముకేశ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

## ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణకు పిలుపు

జగిత్యాల రూరల్, జూలై 5(ప్రజాజ్యోతి): ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని, జగిత్యాల రూరల్ మండలంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంఘం నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ జగిత్యాల రూరల్



మండల ఇంచార్జ్ మారంపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మారంపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన 'గో టు విలేజ్' కార్యక్రమంలో భాగంగా పల్లెల్లో పర్యటించి, సంఘం సిద్ధాంతాలను, పోరాట లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరేయాలని, సంఘం శ్రేణులు, దండోరా కార్యకర్తలు, మాదిగ సామాజిక వర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల ద్వారా దళిత హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మిక ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరు

కొడిమ్యాల, జూలై 05,(ప్రజాజ్యోతి): మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్, కురుమ, యాదవ, రజక సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగురి నాగభూషణ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, వార్డు సభ్యుడు రమణ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు అర్షణపెల్లి సాయి సాగర్ రెడ్డి, నరేష్ రెడ్డి, నాంపెల్లి అనిల్, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

చొప్పదండి, జూలై 5 (ప్రజాజ్యోతి): చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు



గుర్తించి సాంకేతిక ఆధారాల సహాయంతో స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో లేదా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందుకున్న బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చందపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగుల రాకేష్ ఎన్నిక

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 05 ప్రజా జ్యోతి; చందపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగుల రాకేష్



ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు, పెద్దల సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగుల రాకేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువత ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. సంఘ పెద్దలు, సభ్యులు గంగుల రాకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో చందపల్లి మున్నూరు కాపు సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. "ఐక్యతే మన బలం... అభివృద్ధే మన లక్ష్యం" అనే నినాదంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సభ్యులు పిలుపునిచ్చారు.

# అనస్థీషియా వైద్యులు ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్

కరీంనగర్ టౌన్ జులై 5 (ప్రజాజ్యోతి ) వైద్య రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా అనస్థీషియా వైద్యులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగు పర్చుకుంటూ, అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని



ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ (ఐఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యయన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శాస్త్రీయ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్ అన్నారు. విద్యానగర్‌లో జరిగిన ఈ శాస్త్రీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ అనస్థీషియా విభాగం ప్రతి శస్త్రచికిత్స విజయానికి వెన్నెముక లాంటిదని అన్నారు. రోగుల భద్రతే ప్రధాన లక్ష్యంగా వైద్యులు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతలు, చికిత్సా విధానాలను నేర్చుకుంటూ సేవలు అందించాలని సూచించారు. శాస్త్రీయ సదస్సులు వైద్యులకు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర అనుభవాలను పంచుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రముఖ అనస్థీషియా నిపుణులు ఆధునిక అనస్థీషియా విధానాలు, క్లిష్ట శస్త్రచికిత్సల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చికిత్సా విధానాలు, క్రిటికల్ కేర్‌లో తాజా మార్పులు, పేషెంట్ సేఫ్టీ, నొప్పి నివారణలో ఆధునిక పద్ధతులు తదితర అంశాలపై శాస్త్రీయ ప్రసంగాలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది అనస్థీషియా వైద్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, యువ వైద్యులు సదస్సులో పాల్గొని శాస్త్రీయ చర్చల్లో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ముఖ్య అతిథులు, అధ్యాపకులు, శాస్త్రీయ కమిటీ సభ్యులు, స్పాన్సర్లు, నిర్వాహక బృందం, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన వైద్యులు, మీడియా ప్రతినిధులు, వాలంటీర్లు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా వైద్యుల విజ్ఞానాన్ని మరింత పెంపొందించే ఇలాంటి శాస్త్రీయ సదస్సులను నిర్వహించేందుకు కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు. పాల్గొన్నవారు: ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ (ఐఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దేవులపల్లి ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎనమల్ల నరేష్, శాస్త్రీయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఏ. విజయ్ సింగ్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ డాక్టర్ టీ. ఓంప్రసాద్, కరీంనగర్ అధ్యయన శాఖ అధ్యక్షుడు డాక్టర్ టీ. దివ్యం కుమార్, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ నీలేష్ ముద్గల్, డాక్టర్ బి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనస్థీషియా వైద్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలో ఆదర్శ ఇనిస్ట్యూట్ నుండి రాష్ట మొదటి ర్యాంక్ సాధించిన మహిత.

సిరిసిల్ల టౌన్ జులై 05(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎల్లారెడ్డిపేట మండలం ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థిని కూరటి మహిత ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ లో 200 మార్కులకు 191 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించింది. ఈ సంవత్సరం జనవరిలో రాష్ట్ర టెక్నికల్ బోర్డు నిర్వహించిన టైపు రైటింగ్ పరీక్షలలో మహిత సిరిసిల్లలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఆదర్శ టైప్ రైటింగ్ ఇనిస్ట్యూట్ లో శిక్షణ పొంది పరీక్ష రాయడం జరిగింది. టెక్నికల్ బోర్డు ఆదివారం టైప్ లో ఉత్తీర్ణులైన వారి ర్యాంకులను ప్రకటించడం జరిగింది. ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ స్పీడ్ లో 100 మార్కులకు గాను 96, సెకండ్ పేపర్లో 100 మార్కులకు 95 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మహిత మాట్లాడుతూ ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్, డైరెక్టర్ వాజిద్ ప్రోత్సాహంతో, వారి శిక్షణతో ఈ ర్యాంకును సాధించడం ఆనందంగా ఉందన్నారు. టైప్ రైటింగ్ నేర్చుకోవడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని, ప్రభుత్వ, ప్రైవేట్ లెటర్లు, జీవో, మెమో, బ్యాంకు, ఫైనాన్స్ లకు సంబంధించిన స్టేట్మెంట్లు, ఇన్వైస్, డెబిట్, అకౌంట్ సేల్స్, క్రెడిట్ నోట్, బ్యాలెన్స్ షీట్, కోర్టుకు సంబంధించిన జడ్జిమెంట్ లాంటివి నేర్చుకోవచ్చు అన్నారు. ఇంగ్లీషులో కూడా మంచి ప్రావీణ్యం పొంది, కంప్యూటర్ లో గంటలో చేసే పనిని టైప్ పాస్ అయితే 20 నిమిషాలలో పూర్తి చేయవచ్చన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు టైప్ రైటింగ్ ఎంతో ముఖ్యమైందని



తెలిపారు. ఆదర్శ టైప్ రైటింగ్ ఇనిస్ట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్, డైరెక్టర్ వాజిద్, ఇనిస్ట్యూట్ సిబ్బంది, తోటి విద్యార్థులు మహితను అభినందించారు.

# ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి అవగాహన కల్పించడమే లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,జులై,5:ప్రజాజ్యోతి. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని



వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఆదివారం వేములవాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న సిబ్బంది (బీఎల్ఏలు) వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని పేర్కొన్నారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐతరాజుపల్లిలో దారి మైసమ్మ ప్రతిష్ఠాపన

సుల్తానాబాద్ జులై 5 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజు పల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, పట్నం కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దారిన వెళ్లే వాహనదారులు క్షేమంగా ప్రయాణించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, మంచి వర్షాలు కురవాలని సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మైసమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, యూనియన్ ప్రతినిధులు, ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు, కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధర్మారం లో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

కోరుట్ల రూరల్,జూలై 5,(ప్రజా జ్యోతి). కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన బోండ్ల సుమ గారి ఇందిరమ్మ నూతన గృహప్రవేశ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ధర్మారం గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.



అనంతరం కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం ఎంతో ఆనందదాయకమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టి.సి సుభాష్ రెడ్డి, లింగారెడ్డి, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొని బోండ్ల సుమ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసి, నూతన గృహంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# శృంగేరి పిఠాదిపతి ఆశీషులు తీచుకొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,జులై,5:ప్రజా జ్యోతి. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఆది. శ్రీనివాస్, శృంగేరిపిఠాది పతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర స్వామి భారతి స్వామి ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పర్యటనలో బాగంగా ఖమ్మం జిల్లాకేంద్రంలోపర్యటిస్తున్న జగద్గురు దక్షిణమ్నాయశ్రీశృంగేరిశారదపీఠాధిపతులుశ్రీశ్రీ విధు షేఖరభారతిస్వామివారినిరాష్ట్రప్రభుత్వవిప్,వేములవాడశాసనసభ్యులుఆది.శ్రీనివాస్,మర్యాదపూర్వకంగాకలిసిస్వామివారిఆశీస్సులుతీసుకున్నారు.స్వామివారుఆశీర్వాదంఅందజేసిఅమ్మవారిప్రతిమనువిప్అందజేశారు. ఈ కార్యక్రమం లో వారివెంట తెలంగాణ రాష్ట్ర శృంగే రిపీఠంబాధ్యులు, వ్యాసోజుల. రాధాకృష్ణ ఉన్నారు.

# పెద కుటుంబ ఆడబిడ్డ వివాహనికి 10000 వేల రూపాయల టేక్ మంచాల బహుమతి

ఇల్లంతకుంట జూలై 5(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబం రాజలింగం గౌడ్ – మంగ గార్ల పుత్రిక రమ్య – గణేష్ గౌడ్ వివాహం ఆదివారం రోజు జరుగగపడివేల రూపాయల విలువగల టేక్ మంచాలను బి టి అర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన బేంద్రం తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా బేంద్రం మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ



కానుకలు, అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలో సేవా ప్రతినిధులు , యువకులు సమాచారమాందించలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల.నవీన్ రెడ్డి , అనగొని.అవినాష్ , పున్ని.లింగం , గజ్జల . శ్రీనివాస్ గారు, ఎంద్ర.దేవయ్య , పున్ని.సత్తయ్య , జెట్టి.చంద్రయ్య గారు, తడకపెల్లి.పర్శరాములు , బాంగోని.శ్రీనివాస్ , మహేందర్ , రాజేష్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన దాసరి శివ

రామగిరి, జూలై 05 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు వెంటనే స్పందించి నిధులు విడుదల చేయడం పట్ల



మంత్రి శ్రీధర్ బాబు ప్రజల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబును వ్యక్తిగతంగా కలిసి బేగంపేట గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, మౌలిక వసతుల కొరత, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను దాసరి శివ అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలను ఓర్పుగా విన్న మంత్రి, అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాటు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. బేగంపేట గ్రామ ప్రజల తరఫున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మంజూరైన నిధులతో గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమై గ్రామ రూపురేఖలు మారేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

### ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో-ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాంకు ఆహ్వానం

★ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాం సోమవారం భద్రాచలంలో జరిగే ఆదివాసి సమావేశానికి వెళ్తూ మార్గమధ్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సాధరస్వాగతం పలికి కండువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కుసుమ థాయ్ అలాం కు అభినందనలు తెలిపి,డిల్లీ నుండి భద్రాచలం లో ఆదివాసి సమావేశానికి హాజరు కావడం అభినందనీయమని ,ఖమ్మం జిల్లా లో ఆదివాసి కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కిలారు అనిల్ కుమార్, మూడుముంతల గంగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### రామదాసు మందిరంలో
## విజయనగరం భక్తులు కచేరీ





**నేలకొండపల్లి, జులై 5 ప్రజాజ్యోతి:** భక్తరామదాసు ధ్యాన మందిరంలో ఆదివారం విజయనగరం కు చెందిన భక్తులు కచేరీ నిర్వహించారు. విజయనగరం శ్రీరామదాసు సంకీర్తన ప్రచార సమితి పదో వార్షికోత్సవం సందర్భంగా 30 మంది భక్తులు మందిరంలో రామదాసు కీర్తనల కచేరీ నిర్వహించారు. రామదాసు ను కీర్తిస్తూ నిర్వహించిన కచేరీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగర సంకీర్తన ప్రచార సమితి ప్రతినిధులు నౌడూరి కాళీప్రసాద్, వెంకటసుబ్బయ్య, జగన్నాధరాజు, స్థానిక రామదాసు ధ్యాన మందిరం పూజారి సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరికీ

– పేరాయిగూడెంలో సర్ ఫారాల పంపిణీ చేసిన రాజశేఖర్



**అశ్వరావుపేట ఆర్సి / జులై 5( ప్రజా జ్యోతి ):**అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం బూత్ నెంబర్ 164 లో ఓటరు నమోదు మరియు సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగింది. యువనాయకుడు ఎన్. రాజశేఖర్ ఆధ్వర్యంలో 'సర్' ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పేరాయిగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నార్లపాటి సత్యవతి తనయుడైన ఎన్. రాజశేఖర్ స్వయంగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామంలోని అర్హులైన వారందరికీ ఓటరు సేవలు అందాలనే లక్ష్యంతో యువతను, ప్రజలను సమాయత్తం చేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకోవడానికి ఈ ఫారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు కొత్తపల్లి మరియమ్మ, బొబ్బరి తిరపతమ్మ తదితరులు పాల్గొని ఫారాల పంపిణీలో సహకరించారు. స్థానిక నాయకులు, తుమ్మల అభిమానులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ప్రజావాణికి అధికారులు
## సకాలంలో హాజరు కావాలి

★ జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 5,)(ప్రజా జ్యోతి)** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు, కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి

★ బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న
★ అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం
★ భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి



**నేలకొండపల్లి, జూలై 5 ప్రజాజ్యోతి:** జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.





మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

**– రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజలి, వెంకన్న, రాధాకృష్ణమూర్తి, భూక్య సీతయ్య నాయక్, కోటేశ్వరరావు, నాయకులు, గ్రామస్తులు భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదేళ్లగా పట్టా కోసం అధికారులు..

★ నాయకుల చుట్టూ తిరిగా..ప్రజా దర్బార్‌తో పట్టా ఇంటికి తీసుకొచ్చి ఇచ్చారు
★ బాధితుడు భావోద్వేగంతో మంత్రి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు





**నేలకొండపల్లి, జూలై 5 ప్రజా జ్యోతి :** తన తండ్రి చనిపోయాడని...తమ వారసత్వం కు చెందిన భూమి ని తమ కుటుంబ సభ్యుల పేరు మీద పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని ఐదేళ్లగా కార్యాలయం చుట్టూ తిరిగినా... ఫలితం లేదు.. అప్పటి అధికార పార్టీ నాయకులు... అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టా రాలేదు...ప్రజాదర్బార్ తో పట్టాను ఇంటికి వచ్చి ఇచ్చారని బాధితుడు మంత్రి శ్రీనివాసరెడ్డి ఎదుట భావోద్వేగంతో వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ పర్యటన సందర్భంగా ఓ లబ్దిదారుడు తన ఆవేదన ను వెలుబుచ్చారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు 'చెందిన ఐదు ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకం కోసం ప్రతీ రోజు కార్యాలయం చుట్టూ తిరిగాడు. తన తండ్రి మృతి చెందటంతో ఐదు ఎకరాల ను తన కుటుంబ సభ్యుల పేరు మీదన పుస్తకాలు ఇవ్వాలని అప్పటి అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారుల వద్ద కు ప్రతీ రోజు కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని వాపోయారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పట్టాదారు పాసు పుస్తకం కోసం మంత్రికి వినతి పత్రం అందించారు. అంతే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాలను తన ఇంటికి వచ్చి అందించారని సదరు రైతు భావోద్వేగంతో వాపోయారు. తన కష్టం ను తీర్చేందుకు దేవుడులా ఇంటికి వచ్చి వరం ఇచ్చినట్లుగా ఉందని మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. సత్వరమే తమ సమస్యను పరిష్కరించిన మంత్రి కి తమ కుటుంబం పాదాభివందనాలు చేసిన తక్కువనేనన్నారు. ప్రజా దర్బార్ నా జీవితంలో వెలుగులు నింపిందన్నారు. మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, సర్పంచ్ కట్టేకోల నాగార్జున, జెర్రిపోతుల అంజని, దండా పుల్లయ్య, మైశా శంకర్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ఉద్యోగుల
# సమస్యల పరిష్కార దిశగా ఐఎన్టీయూసీ

★ ఏరియా క్షేత్రస్థాయి సమావేశంలో ఐఎన్టియుసి



**సత్తుపల్లి జూలై05(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆదివారం నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్,ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కి ఏర్పాటు, ఉద్యోగుల నివసించే కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏసి లు ఏర్పాటు, ఇండోర్ స్టేడియం ప్రారంభించాలని,చిల్డ్రన్ పార్క్,కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని,ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత, అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని,జనరల్ మేనేజర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం) ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్,జే.వి.ఆర్ ఓసి )సునీల్ వర్మ(ప్రాజెక్ట్ ఆఫీసర్,కిష్టారం ఓసి) శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ )సోమశేఖర్ ( ఏరియా ఇంజినీర్) తిరుపతి (పర్సనల్ ఆఫీసర్ )సురేష్ (డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి) ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు,సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సంక్షేమ అధికారులు కావ్య, శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు క్రాంతి కుమార్, కోటేశ్వరరావు ,నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలి

★ సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ★ తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ అభినందనీయం ★ ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ప్రతి నెల మొదటి ఆదివారం తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చే రోగులకు కాళ్ళ రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని నున్నా ప్రారంభించారు.ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ.. ప్రభుత్వాలు సేవరంగా నుంచి తప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ముఖ్యంగా విద్యా,వైద్య రంగాలను పూర్తిగా వదిలేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ట్రస్ట్ ను నిరంతరాయంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అల్పాహారాన్ని ఏర్పాటు చేసిన కాళ్ల రామారావు ట్రస్టుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.భారవి మాట్లాడుతూ.. సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి కేవలం 100 రూపాయలకే నెలకు సరిపడా బిపి,షుగర్ మందులు అందించడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, డివిజన్ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు తోట నరేష్ రెడ్డి, గోగుల నాగరాజు తదితరులు ఉన్నారు.




### అరుణను పరామర్శించిన
## మందపాటి ప్రభాకర్ రెడ్డి



**సత్తుపల్లి జూలై05 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని 21వార్డు లో గల ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్ గౌడ్ వారు మాతృమూర్తి అరుణకు గత కొద్ది రోజుల క్రితం గాయం అయింది. 21 వ వార్డు కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని పలు సూచనలు, సలహాలు అందజేశారు.

### పంట విస్తీర్ణానికి అనుగుణంగా
## యూరియా బుకింగ్ చేసుకోవాలి

★ జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 5,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్లో పలు మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సవరించిన ఈ మార్గదర్శకాలు నేటి నుంచి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమల్లోకి వస్తాయని తెలిపారు, యూరియా బుకింగ్‌ను పంట విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీ విధానంలో నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల వరకు సాగు చేసే రైతులు తమ పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుక్ చేసుకుని పొందవచ్చని అన్నారు . రెండు ఎకరాలకు పైగా ఐదు ఎకరాల వరకు సాగు చేసే రైతులు పంట అవసరానికి అనుగుణంగా యూరియాను రెండు విడతలుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేసే రైతులకు యూరియా మూడు విడతలుగా 40 శాతం, 30 శాతం, 30 శాతం నిష్పత్తిలో బుకింగ్ అయ్యే విధంగా యాప్‌లో మార్పులు చేసినట్లు తెలిపారు.రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీసం 20 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉండేలా నిబంధన అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ప్రభుత్వం రూపొందించి సవరించిన మార్గదర్శకాల ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి యూరియాను బుక్ చేసేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లాలో యూరియా ఎరువుల లభ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులందరికీ అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, రైతులందరూ యూరియా బుకింగ్ యాప్‌లో అమలులోకి వచ్చిన సవరించిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలని కలెక్టర్ అంకిత్ కోరారు.

### నారుమడి తయారీతో అధిక దిగుబడులు సాధించవచ్చు

★ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 5,(ప్రజా జ్యోతి)** వరి సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే ఆరోగ్యకరమైన నారుమడి తయారీకి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన నారు మంచి దిగుబడులకు, అధిక లాభాలకు పునాది అని తెలిపారు, ఒక ఎకరానికి నాట్లు వేయడానికి సుమారు 4 సెంట్ల భూమిని నారుమడిగా సిద్ధం చేయాలని చెప్పారు. భూమిని మెత్తగా దుక్కి చేసి సమతలంగా తయారు చేయాలని సూచించారు. దమ్ము నారుమడి పద్ధతిలో సాగు చేసే రైతులు 10 నుంచి 12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ము చేసి పొలాన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు, విత్తనాలను ముందుగా 24 గంటలు నీటిలో నానబెట్టి, అనంతరం 36 గంటలు మూట కట్టాలని, ఇలా చేయడం వల్ల విత్తనాలు త్వరగా, సమానంగా మొలకెత్తుతాయని పేర్కొన్నారు. మొలక వచ్చిన విత్తనాలను సెంటుకు 5 కిలోల చొప్పున నారుమడిలో సమానంగా చల్లాలని సూచించారు. నారుమడిలో పలుచగా నీరు నిల్వ ఉండేలా నిర్వహిస్తే నారు ఆరోగ్యంగా పెరిగి, సరైన సమయంలో నాటేందుకు అనుకూలంగా తయారవుతుందని తెలిపారు. నారు దశలో సరైన సంరక్షణ చేపడితే పంట ప్రారంభం నుంచే మంచి ఎదుగుదల ఉండి, దిగుబడి పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి నారుమడిని సిద్ధం చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. అదేవిధంగా పంట ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సాంకేతిక సలహాలను వినియోగించుకోవాలని సూచించారు.

